

నిష్పక్షపాత వార్తల నిలయం

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

ఆదివారం 01-03-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 285 రూ॥ 6.00



# సమూల మార్పులతో తెలంగాణ విద్యావిధానం






చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524196, 9908658888

ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి Exclusive

• నివేదిక సమర్పించిన ఏకసభ్య కమిటీ











- అబ్జెక్టివ్ పద్ధతినుంచి, సమగ్ర అభ్యసనం దిశగా మార్పు
- కోచింగ్ సెంటర్లకు కష్టాలు తప్పవు
- ప్రైవేటు స్కూళ్ల విచ్చలవిడి ఫీజులపై నియంత్రణ
- కార్పొరేట్ స్థాయిలో తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు
- ఈఏపీసీఈటీ ప్రవేశపరీక్ష రద్దు
- 12వ తరగతి (ఇంటర్మీడియట్) మార్కుల ఆధారంగా సీట్లు
- టీచర్లకు ఆటోమేటిక్ ప్రమోషన్లకు స్వస్తి
- పనితీరు ఆధారంగా ప్రమోషన్లు
- ప్రాథమిక స్థాయి నుంచే కృత్రిమమేధకు ప్రాధాన్యం
- నర్సరీ నుంచి పీజీ వరకు ఇంగ్లీష్ మీడియం
- 1వ క్లాస్ నుంచి త్రిభాషా సూత్రం అమలు






చార్జ్‌లకు 40% వరకు ప్రభుత్వం పెంచ నుంది. ఈఏపీసెట్‌ను రద్దు చేయడం ద్వారా ప్రభుత్వం విద్యార్థులను విపరీత మానసిక ఒత్తిడినుంచి విముక్తి చేయనున్నది. ముఖ్యంగా ప్రైవేటు కోచింగ్ సెంటర్లు, కోచింగ్ ఈపీసెట్ పేరుతో పెద్ద మొత్తంలో ఫీజులు వసూలు చేస్తుండటంతో విద్యార్థులపై ఆర్థిక భారం విపరీతంగా పడుతోంది. క మిటీ సిఫారసు మేరకు 12వ తరగతి మార్కుల ఆధారంగా సీట్ల కేటాయింపు జరగడంవల్ల వి ద్యార్థులకు మానసిక ఒత్తిడినుంచి, వారి తల్లిదండ్రులకు ఫీజుల భారం నుంచి విముక్తి కలుగ నుంది. ప్రస్తుతం ప్రభుత్వం అమల్లోకి తెస్తున్న విద్యావిధానం ద్వారా, విద్యార్థులు తిరిగి తరగతి గదుల్లో సమగ్ర పాఠ్యాంశాల అభ్యసన ప్రక్రియకు మళ్లుతారు. అంటే ఇప్పుడు కేవలం ఆబ్జెక్టివ్ ప్రశ్నల ఆధారిత పరీక్షా విధానం ఆధారంగా జరిగే అభ్యసకు స్వస్తి పలుకనున్నారు. ఇక నర్సరీ నుంచి పీజీ వరకు ఇంగ్లీషు మాధ్యమంలో చదవడం వల్ల గ్రామీణ ప్రాంతాలు ముఖ్యంగా వెనుకబడిన వర్గాలవారు ఆంగ్లభాష రాకపోవడమన్న ఇబ్బందినుంచి బయటపడతారు. ఫలితంగా ఉ ద్యోగాల్లో గట్టి పోటీ ఇవ్వడమే కాకుండా, అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలను తేలిగ్గా నేర్చుకోగ లుగుతారు. ఇక ప్రాథమిక స్థాయినుంచే ఏఐ పాఠ్యప్రణాళికను అమలుచేయడంవల్ల, గ్లోబల్ డిజిటల్ ఎకానమీ, 2047 నాటికి 3 ట్రిలియన్ల ఎకానమీ సాధనకు అనువైన నైపుణ్యాలను విద్యార్థులు అలవరచుకోగలుగుతారు. తెలంగాణ ఎడ్యుకేషన్ స్టాండర్డ్స్ అథారిటీ (టీఈఎస్ఏ), ప్రైవే టు స్కూళ్లలో ఫీజుల నియంత్రణపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరిస్తుంది. ముఖ్యంగా విద్య వాణిజ్యీకరణను నిరోధించడమే కాకుండా, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో సమాన విద్యాప్రమాణాలు కొ నసాగేలా చూస్తుంది. అయితే ఈ కొత్త విద్యావిధానంపై విమర్శలు కూడా లేకపోలేదు. మరింత సమర్థవంతమైన టీచర్ ట్రైనింగ్ లేకుండా ఇంగ్లీషు మీడియం విద్య ఎంతవరకు విజయవంతమవుతుందనేది కొందరు వ్యక్తం చేస్తున్న అనుమానం. ప్రస్తుతం పాఠశాలల్లో అమలు చేయాలనుకుంటున్న పోషకాహార పథకాల అమలుకు 2031 నాటికి రూ.31600 కోట్లు అవసరం. నిజం చెప్పాలంటే విద్యావిధా నంలో ప్రస్తుతం తీసుకువస్తున్న మార్పుల వల్ల "కోచింగ్ కల్చర్"నుంచి విద్యార్థులకు విముక్తి కలుగుతుంది. ఇదే సమయంలో టీచర్లు, అధ్యాపకులను జవాబుదారులుగా చేయడంవల్ల ఇప్పటి మాదిరి ఉద్యోగ భద్రత వుండకపోవచ్చు.









ఈఏపీసెట్ రద్దువల్ల ఇప్పుడు కోచింగ్ సెంటర్లకు కష్టాలు మొదలవుతాయి. ఇప్పటివరకు కార్పొ రేట్ కళాశాలలు, ఈ కోచింగ్‌ల పేరుతో లక్షల రూపాయలు ఆర్జిస్తున్నాయి. కోచింగ్‌ల్లో కూడా రకరకాలు ప్రవేశపెట్టి మరీ విద్యార్థుల తల్లిదండ్రులనుంచి ముక్కుపిండి చేసే వసూలు ప్రక్రియ లకు ఇక ఫుల్‌స్టాప్











## ఈ కమిటీ చేసిన సిఫారసులు ఈవిధంగా వున్నాయి.

- ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీల ఉమ్మడి ప్రవేశపరీక్ష (ఈఏపీసీఈటీ)ని రద్దు చేయాలి. 12వ తరగతి లేదా ఇంటర్మీడియట్‌లో వచ్చిన మార్కుల ఆధారంగానే ప్రొఫెషనల్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పించాలి.
- నర్సరీ నుంచి యూనివర్సిటీ స్థాయి వరకు ఇంగ్లీషు మాధ్యమాన్ని ప్రవేశపెట్టాలి. ఇదే సమయంలో 1వ తరగతినుంచి త్రిభాషా సూత్రాన్ని అమలు చేయాలి.
- ఇప్పటివరకు అమల్లో వున్న ఉపాధ్యాయులకు ఆటోమేటిక్ ప్రమోషన్ విధానానికి స్వస్తి పలకాలి. టీచర్ పనితీరు ప్రమాణంగా మాత్రమే ఇక ముందు ప్రమోషన్లు కల్పించాలి.
- ప్రస్తుతం రాష్ట్రంలోని రెండువేల పాఠశాలలను తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌గా మార్చాలి. అంతేకాదు నర్సరీ నుంచి 12వ తరగతి వరకు ఒకే క్యాంపస్‌లో నిర్వహించాలి.
- ఎస్.ఎస్.సి.(10వ తరగతి), ఇంటర్మీడియట్ (12వ తరగతి) బోర్డులను విలీనం చేసి, బోర్డు పరీక్షలను కేవలం 12వ తరగతి స్టాండర్డ్‌లోనే నిర్వహించాలి.
- 2026-27 విద్యాసంవత్సరం నుంచి విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్‌లో పాలు (విజయ డైరీ) త ప్పనిసరిగా ఇవ్వాలి.
- ప్రాథమిక విద్య స్థాయినుంచే కృత్రిమమేధ (ఏఐ) పాఠ్య ప్రణాళికలో చేర్చాలి.
- ఈ ఏఐ పాఠ్య ప్రణాళికకు అనుగుణంగా టీచర్లు, అధ్యాపకులకు స్వల్పకాలిక ఏఐ ట్రైనింగ్‌ను నిర్వహించాలి. అంటే ఇప్పటికి కాలం చెల్లిన టెక్నికల్ ప్రోగ్రామ్‌ల స్థానంలో ఏఐ ఆధారిత కోర్సులకు ఈ ట్రైనింగ్‌ల్లో ప్రాధాన్యతనివ్వాలి.
- ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లో ఈ విధానం విజయవంతమైన నేపథ్యంలో, మిగిలిన 100 నియోజకవర్గాల్లో ఈ స్కూళ్లను పైలెట్ ప్రాతిపదికన ప్రారంభించాలని కమిటీ సిఫా రసు చేసింది.
- ప్రతి స్కూల్‌ను 4-5 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయాలి. ఒక్కొక్క తరగతి గదిని 30 మంది విద్యార్థుల సామర్థ్యంతో నిర్మించాలి.
- తరగతి గదులు డిజిటల్ అభ్యసనానికి అనువుగా ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానళ్లు (ఐఎఫ్‌పీ లు), డ్యూయల్ డెస్క్‌లు, గ్రీన్ బోర్డులు ఏర్పాటు చేయాలి.
- పూర్తి స్థాయి పరికరాలతో సైన్స్ ల్యాబ్‌లు, కంప్యూటర్ ల్యాబ్‌లు ఏర్పాటు చేయాలి. వీటితో పాటు ఆధునిక ఫర్నీచర్‌తో లైబ్రరీలను ఏర్పాటు చేయాలి.
- విద్యార్థులకు పాఠశాలకు వచ్చి వెళ్లేందుకు వీలుగా ప్రత్యేకంగా స్కూల్ బస్సు సదుపా యం కల్పించాలి.
- అగ్రశ్రేణి కార్పొరేట్ విద్యాసంస్థల మాదిరిగానే క్రీడా మైదానాలు ఏర్పాటు చేయాలి.
- సోలార్ ప్యానళ్లు, ఎల్‌ఈడీ లైటింగ్, ప్రకృతి వ్యవసాయం కోసం న్యూట్రిషన్ గార్డెన్‌లు ఏర్పాటు చేయాలి.
- పాలిటెక్నిక్ కళాశాలలు, అడ్వాన్స్‌డ్ టెక్నికల్ సెంటర్లలో కూడా ఏఐ విద్యను తక్షణం ప్రవేశపెట్టాలి.
- యూనివర్సిటీల్లో సెల్ఫ్ ఫైనాన్సింగ్ సిస్టమ్‌ను రద్దు చేసి, ఆయా కోర్సును రెగ్యులర్ చే యాలి.
- యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్స్‌ను పునర్వ్యవస్థీకరించి, వైస్-ఛాన్సలర్ నియామకా ల్లో పారదర్శకంగా పనిచేసే సెర్చ్ కమిటీలను ఏర్పాటు చేయాలి.
- ప్రైవేటు పాఠశాలల్లో ఫీజు నియంత్రణ, ఫీజు నిర్మాణ ప్రక్రియ ఏవిధంగా వుండాలనేది నిర్ణయించేందుకు రిటైర్డ్ జడ్జి లేదా ప్రధాన కార్యదర్శి నేతృ త్వంలో ఒక రాష్ట్రస్థాయి కమిటీని ఏర్పాటుచేయాలి.

హైదరాబాద్, నేటిధాత్రి:

కొత్త విద్యావిధానంపై అధ్యయనం చేసేందుకు నియమించిన ఏకసభ్య కమిటీ తన నివేదికను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సమర్పించడం తాజా పరిణామం. పదవీ విరమణ చేసిన ఐఏఎస్ ఆఫీసర్ ఆకునూరి మురళి ఈ కమిటీకి నేతృత్వం వహించారు. "ఎడ్యుకేషన్ పాలసీ ఆఫ్ తెలంగాణ-2026: విజన్ ఫర్ ఇన్‌క్లూజివ్ ఎక్సలెన్స్" పేరుతో ఈ నివేదికను తయారు చేసారు. ప్రస్తుతంఅమల్లో వున్న విద్యావి ధానంలో సమూల మార్పులను కమిటీ సిఫారసు చేసింది. ముఖ్యంగా వి ద్యార్థి కేంద్రంగా ఈ విద్యావిధానం వుండటం కీలకం.

కమిటీ నివేదికలో పేర్కొన్న సిఫారసుల ప్రకారం తొలి దశ తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటుకు అవసరమైన ఆర్థిక దన్నుతో పాటు కొత్త సంస్కరణలను అమల్లోకి తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అడుగులు ముందుకు వేస్తున్నది. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో 100 తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను (టీపీఎస్) 2026-27 విద్యాసంవత్సరం నుంచి ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్‌కు ఆవల ప్రతి నియోజకవర్గంలో ఒక టీపీఎస్ స్కూల్‌ను ప్రభుత్వం నిర్మిస్తుంది. ఇందులో భాగంగా ప్రభుత్వం ఇప్పటికే క్యూర్ (కాంప్రహెన్సివ్ అర్బన్ రీవైటలైజేషన్& ఎడ్యుకేషన్) కింద ప్రణాళికలు తయారుచేసిన 12 సమీకృత పాఠశాలల్లో, అవసరమైన మౌలిక సదుపాయాలను ఏడాదిలోగా పూర్తిచేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ పాఠశాలల నిర్మాణం ప్రస్తుతం కొండర్గ్, ఆరుట్ల, కల్వకుర్తి, ఖట్టుగూడ, మిర్యాలగూడల్లో కొనసాగుతోంది. తెలంగాణ బడ్జెట్ 2026-27లో విద్యకు అత్యంత ప్రాధాన్యత నివ్వనున్నారు. మొత్తం బడ్జెట్ రూ.3.2 నుంచి 3.25లక్షలకోట్లుగా వుండే అవకాశముంది. ఇందులో విద్యకు అగ్రతాంబూలం ఇ వ్వడానికే ప్రభుత్వం కృతనిశ్చయంతోవుంది. 2025-26 బడ్జెట్‌లో ప్రభుత్వం విద్యకు రూ.23,108కోట్లు కేటాయించింది. ఇది అంతకుముందు ఏడాది కంటే 13.5% ఎక్కువ. టీపీఎస్‌ల కోసం ఈ ఏడాది ప్రభుత్వం బడ్జెట్‌లో విద్యకు మరింత ఎక్కువ పెట్టుబడులు పెట్టక తప్పదు. గతంలో రాష్ట్రంలోని 58 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌కు ప్రభుత్వం రూ.11,600కోట్లు కేటాయించింది. ఈ మొత్తంతో వీటిల్లో టీపీఎస్‌లకు నిర్దేశించిన మౌలిక స దుపాయాలే కల్పిస్తారు. ఇక రాష్ట్రంలోని 65 ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్స్ (ఏటీసీ)లుగా అభివృద్ధి చేయనున్నారు. ఈ ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ.2324.2 కోట్లు కాగా టాటా టెక్నాలజీస్‌తో పాటు ఇందులో ప్రభుత్వం, రూ.308కోట్లు పెట్టుబడి పెట్టనుంది. ఇక బ్రేక్‌ఫాస్ట్ లో విజయ పాలు ఇవ్వాలని నిర్ణయించడం వల్ల, డైట్ పడుతుంది. అదీకాకుండా ప్రైవేటు విద్యాసంస్థలు బోధనలో ఆబ్జక్టివ్ మెథడ్, షార్ట్‌కట్ మెథడ్‌లను అనుసరించే విధానానికి అడ్డుకట్ట పడుతుంది. అవి కూడా తప్పనిసరిగా సమగ్ర పాఠ్యప్రణాలికను అనుసరించే విధంగా పద్ధతులు మార్చుకోక తప్పదు. ఇప్పటివరకు ఈఏపీసెట్ కోచింగ్‌పై ఆధారపడి కొనసాగుతున్న చిన్నపాటి కోచింగ్ సెంటర్లు మూతపడటమో లేక ఏఐ లేదా జాతీయ స్థాయి జీఈఈ/నీట్ పరీక్షల కోచింగ్‌కు మరలక తప్పదు. తెలంగాణ పబ్లిక్ స్కూళ్లలో కార్పొరేట్ స్థాయి సదుపాయాల కల్పన వల్ల, ప్రస్తుతం డిజిటల్ సౌకర్యాలు లేకుండా నడుస్తున్న ప్రైవేటు పాఠశాలలనుంచి, మధ్యతరగతి విద్యార్థులు పెద్దఎత్తున టీపీఎస్‌లకు మారే అవకాశాలు పుష్కలం! ఈ కమిషన్ పనితీరు ఆధారిత మూల్యాంకనానికి ప్రాధాన్యం ఇవ్వడం వల్ల, ఒక టీచర్ బోధించే విద్యార్థుల సగటు గ్రేడు వృద్ధిని బట్టి, మెరుగుదల అంచనాలు వేస్తారు. ప్రభుత్వం నియమించిన కె.కేశవరావు కమిటీ ఈ మూల్యాంకనాలకు పాటించాల్సిన నిబంధనల పై అధ్యయనం చేస్తోంది. ముఖ్యంగా ఇవి రాజకీయాలకు అతీతంగా, పారదర్శకంగా, నిస్పాక్షి కంగా వుండే విధంగా చూస్తున్నారు.

ఇక టీచర్లకు తమ పనితీరు ఆధారంగా ఇన్సెంటివ్‌లు లభించనున్నాయి. ఐదేళ్ల కాలంలో విద్యార్థి అభ్యసన ఫలితాల (ఎస్ఎల్ఓ) లక్ష్యాలను అధిగమించిన టీచర్లు మాత్రమే "స్పెషల్ మెరిట్ ఇం క్రిమెంట్స్"కు అర్హులవుతారు. ఇక హెడ్‌మాస్టర్, స్కూల్ అసిస్టెంట్ల ప్రమోషన్ 70శాతం వారి పనితీరు, 30% వారి సీనియారటీలపై ఆధారపడనున్నది. మారుమూల ప్రాంతాల్లోని టీపీఎస్ ల్లో పనిచేసే టీచర్లకు 10% "హార్డ్‌షిప్ అలవెన్స్"ను ప్రభుత్వం చెల్లిస్తుంది. ప్రైవేటు పాఠశాల లు డొనేషన్ల పేరుతో వసూళ్లను ప్రభుత్వం రద్దుచేయనుంది. ఇక వన్‌టైమ్ అడ్మిషన్ ఫీజుపై కూడా పరిమితి విధించనుంది. ప్రైవేటు స్కూళ్లు కూడా తమ ఫీజు వివరాలను ప్రభుత్వ పోర్టల్‌లో వుంచాలి. ఫీజు నిబంధనలు ఉల్లంఘించిన పాఠశాలలకు వాటి స్థాయిని బట్టి రూ.1లక్ష నుంచి రూ.10లక్షల వరకు పెనాల్టీ విధిస్తారు. అధిక ఫీజులు వసూలు చేసిన సంస్థలు, 30 రోజుల్లోగా వడ్డీతో సహా అదనపు మొత్తాన్ని తల్లిదండ్రులకు చెల్లించాల్సి వుంటుంది. ప్రతి జిల్లా కేంద్రంలో డీఈఓ నేతృత్వంలో "గ్రీవెన్స్ సెల్స్‌ను" ఏర్పాటు చేస్తారు. ఇందులో తలిదండ్రుల అసోసియేషన్ కు చెందిన ఒకరు సభ్యులుగా వుంటారు. ఇందులో తల్లిదండ్రులు చేసిన ఫిర్యాదుకు సదరు స్కూల్ వారం రోజుల్లోగా తప్పనిసరిగా స్పందించాలి. దీనికి సంబంధించిన విధివిధానాలకు కె.కేశవ రావు కమిటీ తుదిరూపం ఇస్తోంది. ఒకవేళ డీఈఓ చర్యలు తీసుకోవడంలో విఫలమైతే, ఆటో మేటిక్‌గా ఈ ఫిర్యాదు రాష్ట్రస్థాయికి వెళ్లే విధంగా నిబంధనలు రూపొందిచనున్నారు.



# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం



ఆదివారం 01-03-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 285 రూ॥ 6.00


# భూ భారతి కాదు.. అది భూ దోపిడీ

## కాంగ్రెస్ నాయకులు, అధికారుల జేబులు నింపడానికే కొత్త భూ భారతి పోర్టల్.



- స్కామ్ వెనుక ఉన్న పెద్ద తలకాయలను కాపాడేందుకే ఆపరేటర్ల అరెస్ట్
- ధరణిని రద్దు చేసి తెచ్చిన భూ భారతితో ప్రజల ఆస్తులకు రక్షణ కరువైంది..
- ఈ కుంభకోణంపై తక్షణమే సిట్టింగ్ జడ్జితో లేదా సిట్ తో విచారణ జరిపించాలి.
- జనగామలో కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర ధ్వజమెత్తింపు

నేటిధాత్రి, జనగామ :

కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పగా ప్రచారం చేసుకుంటూ తీసుకొచ్చిన భూ భారతి పోర్టల్ ఇప్పుడు అక్రమార్కులకు అడ్డాగా మారిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ టి. హరీష్ రావు తీవ్ర ఆరోపణలు చేశారు. ధరణిపై బురదజల్లి భూ భారతి తెచ్చామని చెప్పిన కాంగ్రెస్ నాయకులు, ఆ పోర్టల్‌లో జరుగుతున్న భారీ కుంభకోణంపై ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు.

ఈరోజు జనగామ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను ఎలా భ్రష్టుపట్టించిందో, రైతులను ఎలా మోసం చేస్తోందో వివరించారు.

### "భూ భారతి పోర్టల్‌తో దళారులకు భూ హారతి"

ధరణి పోర్టల్‌లో లోపాలున్నాయని విమర్శించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఎన్ఐసీ సాఫ్ట్‌వేర్‌తో భూ భారతి తీసుకొచ్చామని గొప్పలు చెప్పిందని హరీష్ రావు గుర్తు చేశారు. కానీ ఇప్పుడు ఆ పోర్టల్ ఖజానాకు గండి కొడుతూ దళారులకు భూ హారతి పడుతోందని ఆరోపించారు.

వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లలో ప్రజలు పూర్తి డబ్బులు చెల్లిస్తే, పోర్టల్‌లోని ఎడిటింగ్ ఆప్షన్‌ను వాడుకుని కేవలం 10 శాతం మాత్రమే ప్రభుత్వానికి కట్టించి, మిగిలిన 90 శాతం దళారులు జేబుల్లో వేసుకుంటున్నారని అన్నారు.

### 37 మండలాల్లో కుంభకోణం – ప్రభుత్వ వైఫల్యం

37 మండలాల్లో భూ భారతి కుంభకోణం దర్జాగా నడుస్తున్నా, కనీసం నిఘా వ్యవస్థలకు కూడా తెలియకపోవడం ప్రభుత్వ వైఫల్యమేనని విమర్శించారు. విలేకరులు వార్తలు రాస్తే తప్ప ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రికి ఈ స్కాం గురించి సోయి రాకపోవడం దురదృష్టకరమన్నారు.

ఈ కుంభకోణం వెనుక అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు, పెద్ద అధికారులు ఉన్నారని, వారి పేర్లు బయటకు రాకుండా నామమాత్రంగా ఆపరేటర్లను అరెస్ట్ చేసి కేసులు నీరుగారుస్తున్నారని ఆరోపించారు. వెంటనే సిట్ ఏర్పాటు చేసి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

### నిషేధిత భూముల పేరుతో వసూళ్లు

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నుంచి మండల స్థాయి అధికారుల వరకు అందరూ కలిసి నిషేధిత భూముల పేరుతో వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. లక్షల ఎకరాలను ఉద్దేశపూర్వకంగా నిషేధిత జాబితాలో పెట్టి, వసూళ్లు కాగానే తొలగించడం ప్రభుత్వానికి నిత్యకృత్యంగా మారిందన్నారు. నేడు ఆ జాబితా కోటి ఎకరాలు దాటిందని, వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

### "కేసీఆర్ హయాంలో రైతులకు న్యాయం"

కేసీఆర్ హయాంలో 6 లక్షల 18 వేల మంది రైతులకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా సాదా బైనామాలు చేసి పాస్‌బుక్కులు ఇచ్చామని గుర్తు చేశారు. రెండో విడత కోసం దరఖాస్తు చేసిన 8 లక్షల 92 వేల మంది రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త నిబంధనల పేరుతో అన్యాయం చేస్తోందన్నారు. వెంటనే బాండ్ పేపర్ అఫిడవిట్ నిబంధన తొలగించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

### పాస్‌బుక్కులు లేవు.. రైతులకు కష్టాలు

రిజిస్ట్రేషన్ సమయంలో రూ.300 వసూలు చేస్తున్నా, ఆరు నెలలైనా పాస్‌బుక్కులు ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాస్‌బుక్ లేకపోతే ఎరువులు, బ్యాంకు లోన్లు రావని, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కేసీఆర్ హయాంలో వారం రోజుల్లోనే పాస్‌బుక్ ఇంటికే వచ్చేదని గుర్తు చేశారు.

### నీటి దోపిడీపై ప్రభుత్వ నిర్లక్ష్యం

నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులలో కాంగ్రెస్ ప్రభుత్వం అతి తక్కువ నీటిని వినియోగించుకుంటోందని, ఆంధ్రప్రదేశ్ మన నీళ్లను అడ్డగోలుగా మళ్లిస్తున్నా ముఖ్యమంత్రి చూస్తూ ఊరుకుంటున్నారని విమర్శించారు. ఇరిగేషన్ మంత్రి పూర్తిగా ఫెయిల్ అయ్యారని అన్నారు.

### ధరల భారం.. ప్రజలపై మోత

కాంగ్రెస్ పాలనలో సామాన్యుడిపై ధరల భారం నిత్యకృత్యంగా మారిందన్నారు. మోటార్ సైకిల్‌పై లైఫ్ టాక్స్ పెంపు, ఆర్టీసీ ఛార్జీల పెంపు ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయని అన్నారు. రైతుబంధు ఓట్ల కోసమే వేస్తున్నారని విమర్శించారు.

# దేవాలయాలపై కాంగ్రెస్ కుట్ర..?

## విశాఖ శారద పీఠం కూల్చివేత యత్నం ఆరోపణ

### ఆలయ పరిరక్షణకు బీఆర్ఎస్ పోరాటం చేస్తుంది: మాజీ మంత్రి హరీష్ రావు

నేటిధాత్రి, కోకాపేట్ :

కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇండ్లతో పాటు ఇప్పుడు దేవాలయాలు, మఠాలను కూడా కూల్చేందుకు కుట్రలు చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డెప్యూటీ ఫ్లోర్ లీడర్ టి. హరీష్ రావు మండిపడ్డారు. కోకాపేట్ నియోపోలిస్‌లోని విశాఖ శారద పీఠం, రాజశ్యామల అమ్మవారి ఆలయాన్ని రెవెన్యూ, పోలీసు అధికారులు చుట్టుముట్టి ఖాళీ చేయాలంటూ భయాందోళనలకు గురిచేస్తున్న నేపథ్యంలో హరీష్ రావు అక్కడికి చేరుకుని ఆలయాన్ని సందర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.

**"వినాశకాలే విపరీత బుద్ధి"**

రేవంత్ రెడ్డి పాలన అడ్డగోలు వ్యవహారాలకు దిగజారిందని విమర్శించిన హరీష్ రావు, ఇప్పుడు దేవాలయాలను కూల్చే స్థాయికి ప్రభుత్వం చేరుకుందని ఆరోపించారు.

2019లో కేసీఆర్ ప్రభుత్వంలో కోకాపేట్ సర్వే నంబర్ 240లో విశాఖ శారద పీఠానికి క్యాబినెట్ ఆమోదంతో రెండు ఎకరాల స్థలం కేటాయించామని తెలిపారు. పీఠం నిర్వాహకులు రూ.1.05 కోట్లు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, హెచ్ఎండిఎకు రూ.23 లక్షలు చెల్లించి అనుమతులు పొందారని చెప్పారు.

అక్కడ శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారి దేవాలయం, గోశాల, నిత్య అన్నదాన సత్రం, వేద పాఠశాల నిర్మాణం జరిగిందని పేర్కొన్నారు. అప్పటి నుంచి నిత్య పూజలు కొనసాగుతున్నాయని తెలిపారు.

**వాటర్ వర్క్స్ పేరుతో స్వాధీనం?**

ప్రభుత్వం వాటర్ వర్క్స్ నిర్మాణం కోసం ఈ స్థలాన్ని తీసుకుంటున్నామని చెబుతోందని, అయితే ఆలయానికి ఎదురుగా ఉన్న 17 ఎకరాల ప్రభుత్వ భూమిలో నిర్మించవచ్చని హరీష్ రావు ప్రశ్నించారు. ఆ భూమిని భాగ్యలక్ష్మి మైన్స్ అండ్ మినరల్స్ పేరుతో అక్రమంగా కట్టబెట్టారని ఆరోపించారు.

ఓపెన్ ఆక్షన్ చేస్తే ప్రభుత్వానికి వందల కోట్లు వచ్చేవని, కానీ నామినేషన్ పద్ధతిలో కట్టబెట్టి ప్రజాధనాన్ని నష్టపరిచారని అన్నారు. ఓఆర్ఆర్‌కు కిలోమీటరు పరిధిలో క్రషర్లు ఉండకూడదన్న నిబంధనలు ఉన్నా, ఐదు రెడీమిక్స్ ప్లాంట్లు ఏర్పాటు చేశారని విమర్శించారు.

**"నోటీసులు లేకుండానే పోలీసుల చర్యలు"**

నిన్న రాత్రి 11:30 గంటలకు వందలాది మంది పోలీసులు, రెవెన్యూ అధికారులు వచ్చి ఆలయ నిర్వాహకులను భయాందోళనలకు గురిచేశారని తెలిపారు. ఉదయం పూజల సమయంలో కూడా అడ్డంకులు కల్పించారని ఆరోపించారు. క్యాబినెట్ నిర్ణయం తీసుకునే ముందు పీఠాధిపతులతో మాట్లాడే కనీస సంస్కారం ప్రభుత్వానికి లేదని విమర్శించారు.

# ఏపీలో జోరుగా పెన్షన్ల పంపిణీ

- విజయనగరంలో సీఎం చంద్రబాబు హాజరు
- పాలకొల్లులో మంత్రి నిమ్మల పంపిణీ



అమరావతి, నేటిధాత్రి:

ఏపీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ శరవేగంగా సాగుతోంది. మార్చి1 ఆదివారం సెలవు కావడంతో ఒకరోజు ముందుగానే అంటే శనివారం పింఛన్లను పంపిణీ చేపట్టారు.

ఉదయం 11 గంటల నాటికి సుమారు 82 శాతం మేర పింఛన్లు అందజేశారు. ప్రభుత్వం 62.76 లక్షల మంది లబ్దిదారులకు రూ. 2,725 కోట్లు విడుదల చేసింది. ఇప్పటి వరకు 51.86 లక్షల మందికి పింఛన్లు పంపిణీ అయ్యాయి. స్వర్ణవార్డు, స్వర్ణగ్రామ సిబ్బంది.. లబ్దిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి నగదుగా అందజేస్తున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయనగరం జిల్లా చీపురుపల్లి నియోజకవర్గం రావివలస గ్రామంలో అక్కడ లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేపట్టారు. మరోవైపు పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో మంత్రి నిమ్మల రామానాయుడు పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. వృద్ధురాలికి పింఛన్ అందజేసి ఆమె యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ.. అసెంబ్లీ సమావేశాలకు జగన్ మోహన్ రెడ్డి, వైసీపీ ఎమ్మెల్యేలు ముఖం చాటేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. అసెంబ్లీ నుంచి ఎస్కేప్, శాసనమండలికి వాకౌట్, రోడ్డుపై రప్పా రప్పా సంస్కృతి వైసీపీదని విమర్శించారు. 2029లో అధికారంలోకి వస్తే రాక్షసత్వం ప్రదర్శిస్తామన్న వైసీపీ వ్యాఖ్యలను మంత్రి ఖండించారు. మానవత్వంతో పనిచేసే కూటమి ప్రభుత్వమా లేక రాక్షసత్వం గల వైసీపీనా అని ప్రజలు తేడా బేరీజు వేసుకోవాలన్నారు. జగన్.. ఓటమి నుంచి గుణపాఠం నేర్చుకోకుండా తప్పిదాలు చేస్తున్నారని తెలిపారు. పురాణకాలంలో యజ్ఞాలను అడ్డుకున్న రాక్షసుల్లా నేడు అభివృద్ధిని, మంచి కార్యక్రమాలను అడ్డుకునే దుష్టశక్తిగా వైసీపీ తయారైందంటూ మంత్రి నిమ్మల రామానాయుడు వ్యాఖ్యలు చేశారు.



# దేశవ్యాప్తంగా హెచ్‌పివి వేక్సినేషన్

## చీపురుపల్లి సిహెచ్‌సిలో ప్రారంభించిన చంద్రబాబు



విజయనగరం, నేటిధాత్రి:

దేశవ్యాప్తంగా హెచ్‌పివి వేక్సినేషన్ జరుగుతోన్న వేళ ఎపి రాష్ట్రంలోనూ టీకా కార్యక్రమం కొనసాగుతోంది. శనివారం విజయనగరం జిల్లాలోని చీపురుపల్లి సిహెచ్‌సిలో హెచ్‌పివి వేక్సినేషన్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ ..గర్భాశయ కేన్సర్ రాకుండా బాలికలు ఈ వ్యాక్సిన్స్ వేసుకోవాలని పిలుపునిచ్చారు. ఒకసారి వ్యాక్సిన్ వేసుకుంటే జీవితాంతం రక్షణ ఉంటుందని చెప్పారు. బాలికలు, వారి తల్లితండ్రులతో మాట్లాడి యోగక్షేమాలను తెలుసుకున్నారు. చీపురుపల్లి సిహెచ్‌సి పరిశుభ్రంగా ఉందని సిఎం అభినందించారు. ఈ కార్యక్రమంలో హోం మంత్రి అనిత, వైద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, కలెక్టర్ రామ్ సుందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జ్యుడిషియల్ అకాడమీకి నేడు శంకుస్థాపన



అమరావతి, నేటిధాత్రి:

రాజధాని అమరావతిలో ఆదివారం జ్యుడీషియల్ అకాడమీ నిర్మాణానికి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ శంకుస్థాపన చేయనున్నారు. తుళ్లూరు మండలం దొండపాడు సమీపంలోని ఈ -4,ఎన్16 జంక్షన్ వద్ద 6.5 ఎకరాల్లో రూ165 కోట్ల వ్యయంతో జుడీషియల్ అకాడమీ నిర్మాణం జరగనుంది. ప్రస్తుతం మంగళగిరిలోని అద్దె భవనంలో జ్యుడీషియల్ అకాడమీ కొనసాగుతోంది. హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాగూర్,సీఎం చంద్రబాబు, గవర్నర్ అబ్దుల్ నజీర్,ఇతరులు హాజరుకానున్నారు. అకాడమీ శంకుస్థాపనకు సంబందించిన ఏర్పాట్లలో ప్రభుత్వం యంత్రాంగం నిమగ్నమైంది.

# పెరిగిన మిర్చి ధరలతో రైతుల్లో ఆనందం



## గతంలో ఎప్పుడూ లేనంతగా పెరిగినట్లు వెల్లడి

వరంగల్, నేటిబ్యూత్రి:

మిర్చి రైతులకు మళ్లీ చాలాకాలం తరవాత మద్దతు ధరలను మించి ధరలు దక్కుతున్నాయి. ఆలస్యంగా అయినా ధరలు దక్కడంపై రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వరంగల్ చుట్టుపక్కల రైతులు మిర్చిని నాణ్యతతో పండిస్తున్నట్లు వెల్లడించారు. వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్లో చపాట దేశీ మిర్చి ధరలు పెరిగాయి. నాలుగు సంవత్సరాల తరువాత దేశీ మిర్చి ధరలు పుంజుకున్నాయని రైతులు అన్నారు. ఈ–నామ్ విధానంలోని ఈ–వేలంలో వ్యాపారులు క్వింటాకు గరిష్ఠంగా రూ.18,789, కనిష్ఠంగా రూ.17,521, సగటున రూ.18,489 ధరల చొప్పున ఖరీదులు చేశారు. మార్కెట్‌లో ఈ నెల మొదటివారంలో మిర్చి సీజన్ ప్రారంభం కాగా, తొలుత క్వింటాకు రూ.16,300 నుంచి రూ.16,800 వరకే సగటు ధరలు ఉన్నాయి. మార్కెట్‌కు వరుస సెలవుల అనంతరం ఈనెల 18న సగటు ధర రూ.17,011ఉండగా క్రమంగా పెరుగుతూ తాజాగా రూ.18,489కి చేరింది. ఖమ్మం, వరంగల్ మార్కెట్ల రాబడులు, కోల్డ్ స్టోరేజీల్లో ఉన్న నిల్వలు, ఇతర దేశాల ఎగుమతుల అంశాలన్నీ ఇక్కడి మిర్చి ధరలను ప్రభావితం చేస్తున్నట్లు వ్యాపారులు విశ్లేషిస్తున్నారు. 2021–22లో మిర్చి ధరలు, ముఖ్యంగా దేశీ మిర్చి ధర క్వింటాకు లక్ష రూపాయల వరకు పలికింది. ఆ తరువాత గడిచిన నాలుగేళ్లుగా రూ.30వేల నుంచి రూ.40వేలు.. తేజ, వండర్‌హాట్, యూఎస్ 341 లాంటి రకాలకు రూ.12వేల నుంచి రూ.16వేలు పలికాయి. దీంతో రైతులు తీవ్ర ఆందోళన చెందారు. అనేక మంది రైతులు మిర్చి బస్తాలను కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేసుకున్నారు. ప్రస్తుత సీజన్‌లో కొంత కాలంగా ధరలు పెరుగుతూ వస్తున్నాయి. శుక్రవారం వరంగల్ వ్యవసాయ మార్కెట్లో దేశీ మిర్చి క్వింటాకు రూ.50 వేలు పలికింది. జియోట్యాగింగ్ కలిగిన దేశీ మిర్చికి విదేశాలలో మంచి డిమాండ్ ఉండడంతో ఎగుమతులు చేసేందుకు వ్యాపారులు ఆసక్తి చూపుతున్నారు. కాగా, వరంగల్ వ్యవసాయ మార్కెట్లో శుక్రవారం మిర్చి ధరలు గరిష్ఠంగా క్వింటాకు ఈ విధంగా ఉన్నాయి. తేజ – రూ.18,700, వండర్‌హాట్ – రూ.36వేలు, దీపిక రూ.30 వేలు, యూఎస్ 341 – రూ.22.100, ఎల్లో మిర్చి (తేజ) రూ.23 వేలు, తాలు మిర్చి రూ.12వేలు ధర పలికాయి. కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌కు శుక్రవారం 45 మంది రైతులు 495 బస్తాల్లో తేజరకం మిర్చి విక్రయానికి తీసుకువచ్చారు.

# మరోమారు భగ్గుమన్న పుత్తడి ధరలు

## పెళ్లిళ్ల సీజన్ కావడంతో సామాన్యుల బెంబేలు



న్యూఢిల్లీ, నేటిధాత్రి:

దేశంలో బంగారం, వెండి ధరలు సామాన్యుల అంచనాలకు అందని విధంగా మారుతున్నాయి. రెండు రోజుల పాటు దాదాపు స్థిరంగా కొనసాగిన ధరలు శనివారం ఒక్కసారిగా భగ్గుమన్నాయి. దేశంలో బంగారం ధర సగటున రూ.3 వేల మేర పెరగ్గా వెండి ధర కూడా చెప్పుకోదగ్గ స్థాయిలోనే ఎగబాకింది. అసలే పెళ్లిళ్ల సీజన్ కావడంతో సామాన్యులకు ధరలు కంగారు పెట్టిస్తున్నాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, శనివారం ఉదయం 10.00 గంటల సమయంలో హైదరాబాద్‌లో 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర రూ.1,64,730లకు చేరుకుంది. నిన్నటి ముగింపు ధరతో పోలిస్తే ఏకంగా రూ.3,160ల మేర పెరిగింది. ఇక 22 క్యారెట్ పసిడి ధర కూడా రూ.2,900ల మేర పెరిగి రూ.1,51,000లకు చేరుకుంది. నగరంలో వెండి ధర కూడా రూ.5 వేల మేర పెరిగింది. ప్రస్తుతం కిలో వెండి రూ.3 లక్షలుగా ఉంది. చెన్నైలో 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర గరిష్ఠంగా రూ.1,65,820కు చేరింది. ముంబై, కర్ణాటక, బెంగళూరు నగరాల్లో మేలిమి బంగారం ధర రూ.1,64,730గా ఉంది. ఢిల్లీలో రూ.1,64,880ల వద్ద కొనసాగుతోంది. ఇక 22 క్యారెట్ ఆర్నమెంటల్ బంగారం ధర (10 గ్రాములు) చెన్నైలో రూ.1,52,000గా, ముంబై, కోల్‌కతా, బెంగళూరు నగరాల్లో రూ.1,51,000 వద్ద కొనసాగుతోంది. నగరాల వారీగా వెండి ధరలను పరిశీలిస్తే.. చెన్నైలో కిలో వెండి ప్రస్తుతం రూ.3 లక్షలకు చేరుకుంది. ముంబై, ఢిల్లీ, కోల్‌కతా, బెంగళూరు నగరాల్లో రూ.2.95 లక్షల వద్ద కొనసాగుతోంది.

# విద్యా కమిషన్ సిఫారసులతో పేద విద్యార్థులు విద్యకు దూరం

## తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన : బండి సంజయ్



హైదరాబాద్, నేటిధాత్రి:

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా కమిషన్ రిపోర్టును చెత్తబుట్టలో వేయాలని ఎద్దేవా చేశారు. విద్యారంగ అభ్యున్నతి కోసం సిఫారసులేవి? అని ప్రశ్నించారు. టీచర్ల జీతాలను తగ్గించాలని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. విద్యావేత్తలు లేని విద్యా కమిషన్ ఇదని విమర్శించారు. ఇవాళ(శనివారం) హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. అర్బన్ నక్సలైట్ ఆధ్వర్యంలో వేసిన కమిషన్‌కు విలువేముంది..? అని నిలదీశారు.

పేద విద్యార్థులు విద్యకు దూరం..

విద్యాశాఖకు మంత్రి లేరనే విషయాన్ని కూడా గుర్తించని కమిషన్ ఎందుకు? అని బండి సంజయ్ ప్రశ్నల వర్షం కురిపించారు. చాక్ పీసులకు పైసల్లేక, స్కావెంజర్లు లేక స్కూళ్లు అల్లాడుతుంటే పరిష్కార మార్గాలు చూపరా..? అని ఫైర్ అయ్యారు. కనీస ఉత్తీర్ణత మార్కులను 35 నుంచి 45కు పెంచడం దుర్మార్గమని అన్నారు. పేద విద్యార్థులు స్కూల్ స్థాయిలోనే ఫెయిలై ఉన్నత విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాలతో, విద్యార్థుల తల్లిదండ్రుల అభిప్రాయాలను తీసుకోకుండా రూపొందించిన ఏకపక్ష నివేదిక ఇదని ధ్వజమెత్తారు. ఉపాధ్యాయులకు అవమానం..

ఉపాధ్యాయులను విద్యా కమిషన్ అవమానించిందని బండి సంజయ్ మండిపడ్డారు. స్థానిక పరిస్థితులను పట్టించుకోకుండా విదేశాల్లో తిరిగి నివేదిక ఇస్తే ఒరిగేదేముంది..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఉపాధ్యాయులారా...మీకు అండగా బీజేపీ ఉంటుందని భరోసా కల్పించారు. ఇళ్ల కూల్చివేతలో రేవంత్‌రెడ్డికి గిన్నిస్ రికార్డు ఖాయమని ఎద్దేవా చేశారు. మావోయిస్టుల విషయంలో రేవంత్‌రెడ్డిది ద్వంద్వ వైఖరి అని ఆగ్రహించారు. అర్బన్ నక్సలైట్లను కమిటీల్లో వేస్తారని... లొంగిపోయిన మాజీలను ప్రోత్సహిస్తున్నారని బండి సంజయ్ దుయ్యబట్టారు.

# 'హెచ్‌పీవీ' వ్యాక్సినేషన్ డ్రైవ్‌కు శ్రీకారం చుట్టిన తెలంగాణ ప్రభుత్వం






హైదరాబాద్, నేటిధాత్రి:

మహిళల ప్రాణాలను హరిస్తున్న గర్భాశయ క్యాన్సర్ (సర్వైకల్ క్యాన్సర్) నివారణ దిశగా తెలంగాణ ప్రభుత్వం శనివారం హ్యూమన్ పాపిలోమా వైరస్ (హ్యూ) వ్యాక్సిన్ పంపిణీకి శ్రీకారం చుట్టింది. హైదరాబాద్‌లోని కింగ్ కోఠి హాస్పిటల్‌లో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ డ్రైవ్‌ను ప్రారంభించారు ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఆడబిడ్డల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఒక బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, కాలుష్యం కారణంగా దేశవ్యాప్తంగా క్యాన్సర్ మహమ్మారి కోరలు చాస్తోంది. దురదృష్టవశాత్తు, మన రాష్ట్రంలో కూడా ఏటా 55,000 నుండి 60,000 క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయి. రాబోయే ఐదేళ్లలో ఈ సంఖ్య మరో 10% పెరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కేన్సర్ వైద్య సేవలు కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాకుండా, ములుగు, ఆదిలాబాద్ వంటి మారుమూల

12లో



# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక



ఆదివారం 01-03-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 285 రూ॥ 6.00


21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

నేటిధాత్రి 21

# 21వ వసంతపు తోరణం

**చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"**

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "20 మైలు రాళ్లు" దాటుకొని ముందుకు సాగుతూ , తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ **"21 వ వసంతం"** లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

## "నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో

**మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....**



మీ
**కట్టా శివ సుబ్రహ్మణ్యం**
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444



వసంతాల అక్షరోద్యమం



మీ
**కట్టా రాఘవేందర్ రావ్**
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

**Corporate Office Address :**

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034

# లక్కీడ్రా పేరుతో కార్ల అమ్మకాలు

## అధిక వసూళ్లపై ఆరోపణలు.....చట్ట బద్ధమా ప్రజలు జాగ్రత్త..!




**వరంగల్, నేటిధాత్రి:**లక్కీ డ్రా పేరుతో 200రూపాయలు చెల్లిస్తే కారు సొంతమవుతుందని ప్రచారం చేస్తూ వరంగల్ నగరంలో లక్కీ డ్రా స్కీములు మళ్లీ వివాదాస్పదంగా మారాయి. ముఖ్యంగా ఉర్సు గుట్ట శివారులో ఓ వ్యక్తి పాత కార్లను లక్కీ డ్రా ద్వారా ఇస్తామని సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపుల ద్వారా ప్రచారం చేస్తూ పలువురి నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు సమాచారం.ప్రచారం ప్రకారం, ప్రతి వ్యక్తి నుంచి నిర్దిష్ట మొత్తం 200 నుండి 2వేల వరకు వసూలు చేసి కూపన్లు ఇస్తున్నారు. అనంతరం లక్కీ డ్రా నిర్వహించి ఒకరికి కారు అందజేస్తామని చెబుతున్నారు. అయితే ఎంతమంది నుంచి డబ్బులు సేకరించారు, ఎన్ని కూపన్లు ముద్రించారు, మొత్తం వసూళ్లు ఎంత అన్న వివరాలపై ఎలాంటి స్పష్టత లేకపోవడం గమనార్హం.

### కార్ల స్థితిగతులపై సందేహాలు.....

లక్కీ డ్రా ద్వారా ఇస్తున్న కారు ఏ కండిషన్‌లో ఉందో స్పష్టత లేదని పలువురు పేర్కొంటున్నారు. కారు పాతదా, కొత్తదా అన్నది కూడా వెల్లడించడం లేదని ఆరోపిస్తున్నారు. వాహనం విలువ, రిజిస్ట్రేషన్ వివరాలు, యాజమాన్య పత్రాలు వంటి అంశాలు ప్రజలకు తెలియజేయకుండా కేవలం కూపన్ల విక్రయంపైనే దృష్టి పెట్టుతున్నట్లు సమాచారం.

### కారు ధర కంటే అధిక వసూళ్లు?...

లక్కీ డ్రా కూపన్ల ద్వారా సేకరించే మొత్తం కారు అసలు ధర కంటే రెండింతలు ఎక్కువగా ఉంటోందని స్థానికులు చెబుతున్నారు. కొందరు నిర్వాహకులు ఏకంగా కొత్త కారు కొనుగోలు చేసి లక్కీ డ్రా పేరుతో విక్రయాలు చేపడుతున్నారని సమాచారం. ఈ విధంగా భారీ లాభాలు పొందుతూ అధికారులను సైతం ప్రభావితం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### చట్టపరమైన అంశం...

న్యాయ నిపుణుల అభిప్రాయం ప్రకారం, డబ్బులు వసూలు చేసి బహుమతులు ఇవ్వడం "లాటరీ" లేదా "ప్రైజ్ చిట్" పరిధిలోకి రావచ్చు. ఇది ప్రైజ్ చిట్స్ మరియు సర్క్యులేషన్ స్కీమ్స్ (బ్యానింగ్) యాక్ట్ 1978 మరియు ఇతర సంబంధిత చట్టాల కింద నియంత్రణలో ఉంటుంది. సరైన అనుమతులు లేకుండా ఇలాంటి లక్కీ డ్రాలు నిర్వహించడం చట్టవ్యతిరేకం అయ్యే అవకాశం ఉందని పేర్కొంటున్నారు.గతంలో కూడా ఇదే తరహాలో లక్కీ డ్రా నిర్వహించగా స్థానిక పోలీసులు పిలిపించి హెచ్చరించినట్లు తెలిసింది. అయినప్పటికీ కార్యకలాపాలు కొనసాగుతున్నట్లు సమాచారం.

### చర్యలు తీసుకోవాలి.....

లక్కీ డ్రా పేరుతో ప్రజలను మోసం చేస్తున్న వారిపై వెంటనే విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు, బాధితులు కోరుతున్నారు. సోషల్ మీడియాలో వచ్చే ఇలాంటి ప్రకటనలను నమ్మే ముందు పూర్తి వివరాలు తెలుసుకోవాలని, అనుమానం ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అధికారులు సూచిస్తున్నారు.

# మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ ప్రవేశాలను సద్వినియోగం చేసుకోవాలి

## కాంగ్రెస్ మైనార్టీ నాయకులు జాఫర్ రిజ్వి



**పరకాల,నేటిధాత్రి:**ఉచిత విద్య వసతి సౌకర్యాలతో తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్ సొసైటీలో 2026-2027 సంవత్సరానికి గాను ప్రవేశాలు ప్రారంభమైన సందర్భంగా శుక్రవారం రోజున విద్యార్థులను నమోదు చేసుకోవడానికి ముస్లిం మైనార్టీల గృహాలకు వెళ్లి ఐదవ తరగతి ప్రవేశాలు అన్నీ వర్గాలకు 6,7,8తరగతిలో మైనారిటీ వర్గాలకు మాత్రమే ఖాళీలు ఉన్నచోట ప్రవేశాలు కల్పించడానికి కాంగ్రెస్ నాయకులు జాఫర్ రిజ్వి ఇంటింటికి తిరిగి ప్రచారము నిర్వహించారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన విద్యార్థుల తల్లిదండ్రులను కళాశాల మైనారిటీ రెసిడెన్షియల్ గురించి చెప్పి విద్యార్థులను పరకాల మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ ఓగులాపురంలో గల స్కూల్లో ప్రవేశములు చేయించాలని విద్యార్థుల పేర్లు నమోదు చేయించి తమ పిల్లలను పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంగ్లీష్ టీచర్ ఎకు సంపత్ కుమార్,మైమున బేగం ఉర్దూ టీచర్,మైనారిటీ నాయకులు జాఫర్ రిజ్వి పాల్గొన్నారు.

# సమీకృత మార్కెట్ బిల్డింగ్ బిల్లులు ప్రభుత్వం వెంటనే చెల్లించాలి..

## 5 కోట్ల 50 లక్షల బిల్లులు బకాయిలు రావాలి : కాంట్రాక్టర్ మీర్ జవీద్ అలీ....



**జహీరాబాద్,నేటిధాత్రి:**జహీరాబాద్. 11 కోట్ల నిధులతో మంజూరైన సమీకృత ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ ను అప్పటి ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు తన్నీరు హరీష్ రావు మంజూరు చేశారు. మార్కెట్ బిల్డింగ్ మంజూరు అనంతరం టెండర్ ప్రాతిపదికన జేజే కన్స్ ట్రాక్షన్ గ్రూప్ కి దక్కిందని, టెండరు దక్కించుకున్న కొద్దిరోజులకె పనులను మొదలుపెట్టి ఉన్నత అధికారుల ఆదేశాలు, ఇంజినీరింగ్ విభాగానికి చెందిన అధికారుల సూచనల మేరకు పనులను వేగవంతంగా పూర్తి చేస్తూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు పనులను పూర్తి చేయడం జరిగిందని సంబంధిత కాంట్రాక్టర్ మీర్ జవీద్ అలీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11 కోట్ల నిధులతో అనగా 5 కోట్ల 50 లక్షలు టీయూఎఫ్ఐడిసి నిధులు మాత్రమే ప్రభుత్వం చెల్లించిందని, 4 కోట్ల 50 లక్షలు స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ (ఎస్డీఎఫ్) నిధులు, 1 కోటి రూపాయలు పట్టణ ప్రగతి కింద కేటాయించారు. ఎస్డీఎఫ్, పట్టణ ప్రగతి కింద ఉన్న నిధులు 5 కోట్ల 50 లక్షల రూపాయలు ఇప్పటివరకు చెల్లించలేదు. ఇదే విషయమై ఎన్నోసార్లు జిల్లా ఉన్నత అధికారులు మార్కెట్ బిల్డింగ్ కి వచ్చి చెల్లింపులు చేస్తాము మీరు బిల్డింగ్ తళలను సంభందిత విభాగానికి అప్పగించాలని అప్పటి కలెక్టర్ వల్లూరి క్రాంతి, అదనపు కలెక్టర్ రాజర్షి షా ఎన్నోసార్లు వచ్చి ప్రకటించిన కార్యరూపం దాల్చలేదు. ఇదే విషయమై కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన కొద్దిరోజుల వ్యవధిలోనే పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో 23 ఫిబ్రవరి 2024 నాడు న జరిగిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ వారం రోజుల్లో 5 కోట్ల 50 లక్షల బిల్లులు చెల్లింపులు చేస్తామని సంబంధిత అధికారులు, బిల్డింగ్ కాంట్రాక్టర్ అయిన తన సమక్షంలో ప్రకటించాడం జరిగిందని, వారి ప్రకటన అనంతరం కొన్ని షరతులతో బిల్డింగ్ కింది భాగమైన మొదటి అంతస్తు తాళాలను సంబంధిత అధికారులకు అప్పగించడం జరిగిందని, వారు ప్రకటన చేసి రెండేళు గడిచిన ఇప్పటివరకు బిల్లులు జమకాలేదని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం బకాయిలను చెల్లించలని కోరారు. ఇప్పటికే మార్కెట్ బిల్డింగ్ పనులను పూర్తి చేసి దాదాపు నాలుగేళ్లు గడుస్తున్న మిగిలిన 5 కోట్ల 50 లక్షల రూపాయలు రాక సంబంధిత కాంట్రాక్టర్, కన్స్ ట్రాక్షన్ గ్రూపు ఇబ్బందులు ఎదుర్కొంటుంది. చూడాలి రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బిల్లులు చెల్లించి మార్కెట్ బిల్డింగ్ ను టెండర్ లో దక్కించుకున్న వారికి ఎప్పుడు కేటాయిస్తుందో వేచిచూడాలి.



# హిందూ ధర్మంపై అవగాహన పెంచాలి బ్రహ్మానందా మాయి



**జహీరాబాద్,నేటిధాత్రి:**

న్యాల్కల్: మాత బ్రహ్మానందా మాయి ట్రస్ట్ అధినేత శ్రీ శ్రీ శ్రీ బ్రహ్మానందా మాయి, ప్రతి ఇంట్లో భగవద్గీత ఉండాలని, నిత్యం పూజలు చేయడం ద్వారా ఆధ్యాత్మిక చైతన్యం పెరుగుతుందని అన్నారు.

హిందూ ధర్మం మన సంస్కృతి, సంప్రదాయాలకు మూలస్తంభమని, యువత ధర్మం పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు.

ధర్మాచరణతో సమాజంలో సానుకూల మార్పులు వస్తాయని ఆమె పేర్కొన్నారు.

హైదరాబాద్లోని ఆమె నివాసంలో న్యాల్కల్ మండలం బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు ఓంకార్ యాదవ్ ఆమెను కలిసి సత్కరించారు. కార్యక్రమంలో డా. జనార్దన్ రెడ్డి, నర్సప్ప, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పాలకవర్గం దృష్టి

- కొల్తూరు గ్రామంలో పర్యటన
- సమస్యల గుర్తింపు పరిష్కార చర్యలపై అధికారులకు ఆదేశాలు



**మేడ్చల్, నేటిధాత్రి:** ప్రజా సమస్యల పరిష్కారమే పాలకవర్గ ధ్యేయమని ప్రజలు తమ సమస్యలను నేరుగా ప్రజా ప్రతినిధులకు తెలపాలని చైర్మన్ జాము రవి అన్నారు. మూడుచింతలపల్లి మున్సిపల్ పరిధిలోని కొల్తూర్ లో శుక్రవారం పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పెద్ద కాలువ మరమత్తులకు భూమి పూజా చేశారు.



ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నూతన పాలకవర్గ వార్డుల వారిగా ప్రజా సమస్యలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కోసం ముందుండి పనిచేస్తామన్నారు. కొల్తూరు పర్యటనలో పెద్ద కాలువ పూడికతీత, భగీరథ నీటి సమస్య పరిష్కారం కోసం బోరు మోటర్ల బిగింపు, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ మరమ్మత్తులపై అధికారులతో చర్చించి పరిష్కరించాలని అదేశించారు. ప్రతీవార్డులో దోమల మందు కొట్టిస్తామన్నారు. అనంతరం వైస్ చైర్మన్ శేషిరేఖ మున్సిపల్ చైర్మన్ జాము రవితో పాటు కౌన్సిలర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ శశిరేఖ, కౌన్సిలర్లు నీరజ్ గౌడ్, రమేష్, కమీషనర్ పవన్ కుమార్, డిఈ స్ఫూర్తి, మేనేజర్ ఉషరాణి, ఆర్ఐ రాజేశ్వర్ రెడ్డి, మిషన్ భగీరథ ఏఈ అభిషేక్, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి నాయకులు వెంకటేష్, శ్రీనివాస్ గౌడ్, దత్తు గౌడ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలి: ఎంపీ సురేష్ కుమార్



**జహీరాబాద్,నతిధాత్రి:**సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మునిసిపాలిటీలో జరిగిన అత్యవసర కౌన్సిల్ సమావేశంలో స్థానిక ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్, ఎంఐఎం కౌన్సిలర్ మహ్మద్ రఫీలను శాలువాలతో సత్కరించారు.హౌఈ సందర్భంగా జహీరాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని ఎంపీ ఆశాభావం వ్యక్తం చేశారు.హౌఈ సమావేశంలో కమిషనర్ జైత్ రామ్, ఎంఆర్ దశరథ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ ఘటనపై కోహిర్ లో కొవ్వొత్తి ర్యాలీ

**జహీరాబాద్, నేటిధాత్రి:**

నాగర్ కర్నూల్ కొమ్మెర గ్రామంలో 2 నెలల పసికందును చంపిన ఘటనపై కోహిర్ గ్రామ యువకులు కొవ్వొత్తుల నిరసన ర్యాలీ నిర్వహించారు. 'ఔవ ఝత్ జీబర్అఎవ' అంటూ నినాదాలు చేశారు. ఈ ర్యాలీలో కౌన్సిలర్ నాగరిగారి సంపత్ కుమార్ పాల్గొన్నారు. మానవత్వం మంట కలిసిపోయిందని, దేవుడిని పూజించుకోవడానికి స్వేచ్ఛ లేని రాష్ట్రంలో బ్రతుకుతున్నామని, కన్న కూతుర్ని చంపిన దుండగులను శిక్షించాలని ఒక బాలింత తల్లి పోరాటానికి అండగా ఈ నిరసన ర్యాలీ నిర్వహించినట్లు యువకులు తెలిపారు.



# వివాహ వేడుకల్లో పాల్గొన్న టిజిఐడిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్



**జహీరాబాద్,నేటిధాత్రి:**సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గఝురాసంగం గ్రామ వాసవి కళ్యాణ మండపంలో రాచన్న స్వామి అన్న కూతురి వివాహ వేడుకలు పాల్గొని నూతన వధూవరులకు అక్షంతలు వేసి వివాహ శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మహమ్మద్ తన్వీర్ శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో బీడెక్నే సర్పంచ్ రవి ఆజ్ బాబా బిజీ సందీప్ మొహమ్మద్ మోహిన్ పాండు సంగమేష్ సద్దాం తదితరులు ఉన్నారు,

# ఉచిత కంటి వైద్య శిబిరం, ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రారంభం

**జహీరాబాద్, నేటిధాత్రి:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పర్యటన సందర్భంగా, శుక్రవారం ఉదయం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో పట్టణ ఎన్ఐ వినయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆదర్శ్ నగర్, పస్తుపూర్ జంక్షన్లలో ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రారంభించారు. అలాగే, ఎస్పీ ఫంక్షన్ హాల్లో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసి, దృష్టి లోపం ఉన్నవారికి ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా కవర్ చేయాలని పోలీస్ శాఖ విజ్ఞప్తి చేసింది.




# కౌన్సిలర్ నే కానీ మీ సేవకున్ని-స్వయంగా మంచినీటిని సరఫరా చేస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకారి నవీన్ కుమార్

**మెట్‌పల్లి, నేటిధాత్రి:**



ఈ రోజుల్లో రాజకీయ నాయకుల హంగు, ఆర్భాటం ఎలా ఉంటుందో అందరికీ తెలిసిందే. ఎన్నికల్లో గెలిచామో లేదో ఇక 'నేనే రాజు నేనే మంత్రి' అనుకునే ఈ కాలంలో...

ఓ మున్సిపల్ కౌన్సిలర్ తనను నమ్మి ఓటేసి గెలిపించిన ప్రజలకు సేవ చేయడానికి అప్పుడే సిద్ధమయ్యారు.

అయితే స్వయంగా మంచినీటి సరఫరాను చేపట్టి

ఒకటో వార్డు ప్రజల మన్నలను అందుకుంటున్నారు

ఆ వార్డు కౌన్సిలర్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకారి నవీన్ కుమార్.

ఇక విషయంలోకి వస్తే... ప్రస్తుతం వేసవికాలం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో వార్డు ప్రజలకు మంచినీటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు వాటర్ ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరాను ప్రారంభించారు. అయితే తానే స్వయంగా ఇంటింటికి వెళ్లి మంచినీటిని సరఫరా చేయడం పలువురిని అబ్బురపరిచింది. ఎవరైనా కౌన్సిలర్ గా గెలిస్తే చేసే హంగు ఆర్భాటం అంతా ఇంత కాదు కదా. అయితే పట్టణంలోని ఒకటో వార్డు కౌన్సిలర్, మున్సిపల్ వైస్ చైర్మన్ హోదాలో ఉండి కూడా ఓంకారి నవీన్ కుమార్ తన వార్డు ప్రజలకు మంచినీటిని సరఫరా చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకారి నవీన్ కుమార్ మాట్లాడుతూ వార్డు ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటానని, ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కరించడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

# దోమల నివారణకు తక్షణ చర్యలు సర్పంచ్

సర్పంచి వీరమల్ల సంపత్ రెడ్డి



**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండలం లక్ష్మారెడ్డి పల్లి లో గ్రామ సర్పంచ్ వీరమల్ల సంపత్ రెడ్డి పరిపాలన వ్యవహారాల్లో చురుకుగా ముందుకు సాగుతున్నారు.గ్రామంలో విపరీతమైన దోమల బెడద ఏర్పడడంతో దోమల నివారణకు తక్షణ చర్యలు చేపట్టారు .గ్రామంలో దోమల తీవ్రత ఎక్కువ కావడంతో ప్రజలు వాటి వల్ల అనారోగ్యాలకు గురవుతున్నారు. దోమల సమస్య ఆయన దృష్టికి రావడంతో వెంటనే స్పందించి దోమల నివారణ చర్యకు పూనుకున్నారు.గ్రామంలోని వార్డులలో క్షేత్రస్థాయిలో కలియ తిరుగుతూ గ్రామపంచాయతీ సిబ్బందిచే దోమల నివారణకు మందును పిచికారి చేయించారు.డ్రైనేజీలలో మురుగునీటి నిలువలు ఉన్నచోట్ల బ్లీచింగ్ పౌడర్ చల్లించారు.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు వార్డ్ మెంబర్ జన్నె శరత్,గ్రామపంచాయతీ సిబ్బంది జన్నె మొగిలి లు పాలుగోన్నారు.

# పవిత్ర మాసం రెండో శుక్రవారం ఘనంగా జరుపుకున్న ముస్లిం సోదరులు



**జహీరాబాద్, నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ ఝరాసంగం మండల కేంద్రంలోని ఆలంగిరి జామియా మసీదులో రంజాన్ పవిత్ర మాసంలో రెండో శుక్రవారం ముస్లిం సోదరులు ఘనంగా, భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. ఉపవాస దీక్షల నడుమ ప్రత్యేక నమాజులు, ఖురాన్ పఠనం, దానధర్మాలు చేస్తూ అల్లాహ్ కరుణ కోసం దేశ ప్రజలందరూ మరియు నియోజకవర్గ ప్రజలు మండల ప్రజలు అందరూ సుఖసంతోషాలతో కలిసిమెలిసి ప్రార్థనలు చేశారు. మసీదులన్నీ జుమ్మా ప్రార్థనలకు హాజరైన భక్తులతో కిటకిటలాడయి. ఒకరినొకరు రంజాన్ పండుగ రెండవ జుమ్మా శుభాకాంక్షలు తెలుపుకున్నారు ప్రతిరోజు సాయంత్రం ఎనిమిది గంటల 30 నిమిషాలకు తరావే నమాజ్ మసీదు గురువు ఫిర్దోస్ పాటిస్తున్నప్పుడు గ్రామ మండల ప్రజలందరూ తన వెనుక పూర్తి ఖురాన్ పాఠ్యం వింటూ నమాజ్ పూర్తి చేసుకుంటున్నారు,

# ఆచార్య స్కూల్ వార్షికోత్సవం: సీనియర్ సివిల్ జడ్జి హాజరు

**జహీరాబాద్, నేటిధాత్రి:**




జహీరాబాద్ పట్టణంలోని ఆచార్య స్కూల్, ఈ నెల 27వ తేదీ శుక్రవారం సాయంత్రం 6.30 గంటలకు "వార్షిక దినోత్సవ వేడుకలు-2026"ను ఘనంగా నిర్వహించనుంది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జహీరాబాద్ సీనియర్ సివిల్ జడ్జి-కమ్-చైర్మన్ ఎంఎల్ఎస్సి శ్రీమతి జి. కవితా దేవి హాజరుకానున్నారు.

గౌరవ అతిథులుగా జహీరాబాద్ టౌన్ సి.ఐ. శ్రీ ఎస్. శివలింగం, మండల విద్యాధికారి శ్రీ మాణయ్య పాల్గొంటారు.

విద్యార్థుల సాంస్కృతిక, ప్రతిభా ప్రదర్శనలు ఆకట్టుకోనున్నాయి. రాయల్ కాలనీ సమీపంలోని ఆచార్య స్కూల్ వద్ద జరిగే ఈ వేడుకలకు తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని నిర్వాహకులు కోరారు.

# నల్లమల అమరనాథ్ యాత్రగా పేరుగాంచిన సలేశ్వరం

## లింగమయ్య స్వామి దేవస్థానం జాతర మార్చి 18 నుంచి ప్రారంభంలి



**నాగర్ కర్నూల్, నేటిధాత్రి:** నల్లమల అమరనాథ్ యాత్రగా పేరుగాంచిన సలేశ్వరం లింగమయ్య స్వామి దేవస్థానం జాతర మార్చి 18 నుంచి ప్రారంభంలిజాతర ఏర్పాట్లపై ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సమీక్ష సమావేశం నిర్వహణ,చెంచు యువతతో కలిసి ఏర్పాట్ల పురోగతిపై చర్చ,ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని హామీ,భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచనలు,జాతర నిర్వహణలో స్థానిక చెంచు యువత చురుకైన భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే పిలుపు,సమన్వయంతో జాతరను విజయవంతం చేయాలని అధికారులకు దిశానిర్దేశం

# ఈఓ కార్యాలయమును ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్




**భూపాలపల్లి, నేటిధాత్రి:** శుక్రవారం రేగొండ మండలం కొడవటంచ గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో నూతనంగా నిర్మించిన ఈఓ కార్యాలయం చైర్మన్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. ముందుగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యాలయం ప్రారంభం అనంతరం ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధి, పారదర్శక పరిపాలన మరియు భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు ఈఓ కార్యాలయం కీలకంగా ఉపయోగపడుతుందని తెలిపారు. దేవాలయానికి వచ్చే భక్తులకు సౌకర్యాలు మెరుగుపర్చడం, అభివృద్ధి పనులను వేగవంతం చేయడం లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.దేవాలయం ప్రాంతీయ ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ, ఆలయ కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేసి దేవాలయాన్ని మరింత ప్రాచుర్యం పొందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నాయినేని సంపత్ రావు ఈఓ మహేష్ భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుతోజ్ కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# గుట్ట జాతరకు తగ్గిన భక్తులు



**యాదగిరిగుట్ట, నేటిధాత్రి:** యాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవములు గతంలో ఎంతో వైభవంగా జరిగేవి... వైభవం అంటే హంగులు ఆర్భాటలే కాదు.. భక్తుల రాక... గతంలో బ్రహ్మోత్సవానికి చుట్టూ పక్కల జిల్లాలనుండి తండోప తండాలుగా భక్తులు కాలినడకన, ఎడ్ల బండ్లు, బస్సులద్వారా వేలాదిమంది స్వామి వారి కల్యాణానికి రథోత్సవానికి తరలివచ్చి స్వామి వారిని సేవించి తరించేవారు... ఒకప్పుడు సామాన్యుల దేవునిగా పేరుగాంచిన లక్ష్మీ నరసింహ స్వామి నేడు ధనవంతుల దేవుడిగా అధికారులు మార్చేశారు...స్వామి వారి కల్యాణానికి సామాన్య భక్తులు వచ్చి చూసి తరించేవారు.. కానీ ఈసారి జరిగిన కళ్యాణానికి వీఐపీలు వీవీఐపీల పాసులు ఉన్న వారిని మాత్రమే అనుమతించారు.. సామాన్య భక్తులకి ఎల్ఈడీ స్క్రీన్ దిక్కయ్యాయి... స్వామివారి రథోత్సవానికి వివిధ జిల్లాల నుండి మరియు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నుండి తండోపతండాలుగా వచ్చేవారు.. ప్రచార వైఫల్యమా... అధికారుల నిర్లక్ష్యమో గాని... ఈసారి రథోత్సవానికి భక్తుల సంఖ్య గణనీయంగా తగ్గింది... ముఖ్యంగా స్వామివారి బ్రహ్మోత్సవాల్లో ఆధ్యాత్మిక భావం తగ్గిందని మాత్రం స్పష్టంగా కనబడుతుంది. ఇకనైనా విఐపి సేవలలో తరించకుండా సామాన్య భక్తుల పైన దృష్టి సారిస్తే బ్రహ్మోత్సవాలకి శోభ సంతరించుకుంటుంది. అని భక్తుల అభిప్రాయం.

# గుట్టలో పైప్ లీకేజ్



**యాదగిరిగుట్ట, నేటిధాత్రి:** యాదగిరిగుట్ట ప్రశాంత్ నగర్ లో పైప్ లీకేజ్ వలన రోడ్డు పై నీటిగుంట ఏర్పడింది ఈ విషయం స్థానిక వాట్సాప్ గ్రూపులలో వైరల్ అయినది. ఈ సమస్యపై సమాచారం తెలిసిన వెంటనే గౌరవనీయులైన యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్, 10వ వర్డ్ కౌన్సిలర్ వాణి భరత్ గౌడ్ గార్లకు 10 వార్డులో పైప్ లీకేజ్ వల్ల నిలిచినా నీటి సమస్య పై వెంటనే స్పందించి మున్సిపల్ పరిశుద్ధ కార్మికులతో ఈ రోజు ఉదయం పరిష్కరించడం జరిగింది.

# ప్రజల ఆరోగ్యమే ప్రాథమిక లక్ష్యం




▶▶ మున్సిపల్ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్

**భూపాలపల్లి, నేటిధాత్రి:** 15వ వార్డ్ ప్రజల ఆరోగ్య దృష్ట్యా ఇందిరానగర్, కాకతీయకాలనీలో సంపూర్ణ సురక్ష ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన మెడికల్ క్యాంపు కి ముఖ్య అతిధిగా భూపాలపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ హాజరైనారు ఈ సందర్భంగా వారిని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేణుకుంట్ల మహేష్, నియోజకవర్గ ఇంచార్జి శీలపాక హరీష్ ఆధ్వర్యంలో శాలువా పూలమాల వేసి ఘనంగా సన్మానించడం జరిగింది...ఈ సందర్భంగా వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ మాట్లాడుతూ భూపాలపల్లి మున్సిపాలిటీ 15 వార్డ్ లో ఎప్పుడు ఏ సమస్య ఉన్న నేను నిరంతరం అందుబాటులో ఉంటానని నేను నాయకుడిగా కాకుండా మీ సేవకుడిగా ఉంటానని దానిలో భాగంగానే వార్డ్ లో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి పేద ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఇటువంటి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందనీ,భవిష్యత్తులో కూడా అనేక మంచి కార్యక్రమాలు నిర్వహించి 15వ వార్డ్ ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకు వెళ్తానని హామీ ఇచ్చారు..కార్యక్రమంలో భూపాలపల్లి మండల నాయకులు ,కాలనీ వాసులు ధోర్నాల భార్గవ్,, ధోర్నాల భరత్,,పసుల కుమార్ మేధరి శ్రీను,శీలపాక నరేష్, ధోర్నాల సారయ్య,రేణుకుంట్ల రాజ్ కుమార్,కుమ్మరి అనిల్ కాలనీ వాసులు పాల్గొన్నారు..

# మండపల్లి గ్రామంలో రజక సంఘం పనులు ప్రారంభం....



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలో. ఈరోజు రజక సంఘ భవన నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగింది. సందర్భంగా మండలంలోని మండపల్లి గ్రామంలో ఐదు లక్షల రూపాయలతో రజక సంఘం పనులు ప్రారంభించడం జరిగిందని ఈరోజు మండేపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ పాలకవర్గం ఆధ్వర్యంలో రజక సంఘం పనులు ప్రారంభం చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో. మండపల్లి గ్రామ సర్పంచి గాధగోని సాగర్. గ్రామ వార్డు మెంబర్లు పాలకవర్గ సిబ్బంది రజక సంఘం సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# 6 నెలలకు ఒకసారి ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలి జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి, నేటిధాత్రి:** ఉద్యోగులు ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలరని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంగం ఆధ్వర్యంలో సిబ్బందికి ఆరోగ్య స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించబడినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే సిబ్బంది నిరంతరం ప్రజలతో మమేకమై విధులు నిర్వహిస్తుంటారని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరమని అన్నారు. ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా రక్తపోటు, షుగర్, హీమోగ్లోబిన్, బరువు, తదితర సాధారణ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ పరీక్షల ద్వారా ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి వచ్చే నెలల్లో స్పెసలిస్ట్ వైద్యులచే మెగా వైద్య క్యాంపు నిర్వహించి వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. సిబ్బంది ప్రతి 6 నెలలకు ఒకసారి తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఆరోగ్యవంతమైన సిబ్బందే సమర్థవంతమైన పరిపాలనకు బలమని తెలిపారు.కార్యక్రమంలో ఎస్పి సంకీర్త్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, టిజిఓ కార్యదర్శి సునీల్ కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ మహమ్మద్ సంధాని, కార్యవర్గ సభ్యులు డా మాధ్గుసూదన్, బాబూరావు, డా కుమారస్వామి, ఫణి కుమార్, డా వెంకన్న, సంతోష్, శ్రీనివాసరావు, రాధిక, స్వాతి టీజీఓ ప్రతినిధులు, టీఎన్జీవో అధ్యక్షులు బూరుగు రవి, నాల్గవ తరగతి ఉద్యోగుల సంగం అధ్యక్షులు శంకరయ్య, వైద్య బృందం కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు ప్రారంభం



**సిరిసిల్లటౌన్, నేటిధాత్రి:** సిరిసిల్ల పట్టణ కేంద్రంలోని ఈరోజు ప్రెస్ క్లబ్ లో జనసేన సభ్యత్వ నమోదు ప్రక్రియ కు సంబంధించి జనసేన కరీంనగర్ కో పార్లమెంట్ జనసేన పార్టీ అధ్యక్షులు మహేష్ పెంటల ప్రెస్ మీట్ పెట్టడం జరిగినది, ఇందుకుగాను జనసేన పార్టీకి సంబంధించి సభ్యత్వ నమోదు ప్రక్రియ ఈరోజు నుండి సిరిసిల్లలో కొనసాగించడం జరుగుతుందని . తెలిపారు. జనసేన కో కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షులు మహేష్ పెంటల అధ్యక్షుడు.. మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమాలకు నిలయంగా ఉన్నటువంటి మన జనసేన పార్టీ, ఇందుకుగాను రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా జనసేన పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియ చేపట్టడం జరిగినది. అని ప్రతి జనసేన కార్యకర్తకు ఐదు లక్షల రూపాయల ప్రమాదబీమా మరియు ఏదైనా ప్రమాదంలో గాయపడితే యాభై వేల రూపాయలు ఇన్సూరెన్స్, అంతేకాకుండా పార్టీకి సంబంధించిన కార్యక్రమాలు అనుసంధాన కర్తగా అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఇందుకుగాను జనసేన పార్టీ సభ్యత్వ నమోదుకు ఆధార్ కార్డు, ఫోటో, నామిని ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్, మరియు 400/- రూపాయలు సభ్యత్వ ఫీజు చెల్లించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ కో పార్లమెంట్ జనసేన పార్టీ అధ్యక్షుడు మహేష్ పెంటాల, సిరిసిల్ల జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సారశీపల్లి సాయికుమార్, సాగల జీవన్ అలాగే జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్, కౌన్సిలర్లకు ఘన సన్మానం నిర్వహించిన ఆర్యవైశ్య యువజన సంఘం..



**జమ్మికుంట,నేటిధాత్రి:** జమ్మికుంట పట్టణంలోని ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ, ( జావీద్) మరియు కౌన్సిలర్లకు ఘన సన్మాన కార్యక్రమం స్థానిక రాధాకృష్ణ కళ్యాణ మండపంలో నిర్వహించారు. యువజన సంఘం అధ్యక్షుడు తంగళ్ళపల్లి శ్యామ్ కిషోర్ మరియు హుజూరాబాద్ నియోజకవర్గ యూత్ నాయకుడు దేవునూరి వినయ్, ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లుగా గెలిచిన ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు చందా రాజు, బచ్చు మాధవి శివశంకర్‌తో పాటు ఇతర కౌన్సిలర్లు దిడ్డి రాము, చింతల శ్రీనివాస్, కొలుగూరి సురేష్, గుర్రం కావ్య పరశురామ్‌లను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సంఘం ప్రతినిధులు ప్రజల ఆశయాలను నెరవేర్చేలా సేవ చేయాలని, పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ప్రజాప్రతినిధులు తమపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రజల సమస్యల పరిష్కారం కోసం కట్టుబడి పనిచేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ వైశ్యులు అయిత మహేష్, లెంక్కలపెల్లి శరత్ కుమార్, యంసాని సురేష్, భూపతి సంతోష్ యాద శ్రీధర్ తదితరులు మరియు ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..

# శ్రీ సరస్వతి శిశుమందిర్ లో నూతన తరగతి గదుల నిర్మాణ పూజ..

▶▶ ముఖ్య అతిధులుగా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్..




**జమ్మికుంట, నేటిధాత్రి:** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ఎంతో మంది విద్యార్థులకు విద్య బుద్ధులు అందించి ఉన్నత శిఖరాలు చేర్చిన పాఠశాల ప్రస్తుతం విద్యార్థుల సౌకర్యార్థం నూతన తరగతి గదులు నిర్మాణం కోసం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్, (దిలీప్) వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ, జావేద్,లు హాజరయ్యారు. వీరితోపాటు కౌన్సిలర్లూ ఒగ్గు రమేష్, శీలం శ్రీనివాస్, దిడ్డీ రాము, చింతల శ్రీనివాస్, కొలుగూరి సురేష్, కొలకానీ రాజు, పరుశురాం, మరియు ఆకుల రాజేందర్, రాజ్ కుమార్, రవీందర్ రావు, ప్రధానాచార్యులు,ఆచార్యులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

# కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ...



తంగళ్ళపల్లి, నేటిధాత్రి: తంగళ్ళపల్లి మండలంలోబదనపల్లి ఫంక్షన్ హాలులో ప్రభుత్వ అధికారులచే మండల కేంద్రమైన పల్లి గ్రామాలకు చెందిన వారందరికీ కళ్యాణ లక్ష్మి మరియు .షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి సాది ముబారక్ చెక్కుల పంపిణీలో భాగంగా స్థానిక సిరిసిల్ల ఆర్డిఓ తంగళ్ళపల్లి ఎమ్మార్వో ఆధ్వర్యంలో. లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేయడంతో పాటు గ్రామంలో లబ్ధిదారులందరికీ ఒక లక్ష 116 రూపాయల. అందజేయడం జరిగిందని. ఆడబిడ్డ పెళ్లికి. కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ ద్వారా ప్రభుత్వం లబ్ధిదారులకు డబ్బులు అందించడం . ఈ రకంగా ప్రభుత్వపరంగా ఆడపిల్లల పెళ్ళికి ఎంతో సహాయంగా ఉంటుందని. తెలియజేస్తూ ఒకప్పుడు పెండ్లి సమయంలో కట్న రూపకంగా 10 రూపాయలు వస్తూ ఉంటే దానికి అనుగుణంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం కళ్యాణ లక్ష్మి షాది ముబారక్. ప్రభుత్వం కట్నంగా మహత్తర పథకం తీసుకువచ్చి రాష్ట్రంలో ప్రజలందరికీ ఎంతో సహాయం కంగాతల్లిదండ్రులకు కొండంత అండగా ఉంటుందని. ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే మండలంలోని 160 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్.చెక్కుల పంపిణీ బద్దెనపల్లిలోని ఎస్ ఎస్ గార్డెన్ లో నిర్వహించడం జరిగిందని ఇందుకుగాను మండలంలో ప్రతి గ్రామ సర్పంచి వార్డు సభ్యులు గ్రామ శాఖ అధ్యక్షులు పార్టీలకతీతంగా అందరూ పాల్గొన్నారు అని. తెలియజేస్తూ లబ్ధిదారులు మాకు ఆడబిడ్డ పెళ్లికి ప్రభుత్వపరంగా కళ్యాణ్ లక్ష్మి అలాగే షాది ముబారక్ చెక్కులు రావడానికి ప్రభుత్వపరంగా అలాగే అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో. సిరిసిల్ల ఆర్డిఓ. తంగళ్ళపల్లి ఎమ్మార్వో. ప్రభుత్వ సంబంధిత అధికారులు.ఏఎంసీ చైర్మన్ వేల్పుల స్వరూప.తిరుపతిరెడ్డి. గ్రంధాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్. మార్కెట్ కమిటీ డైరెక్టర్లు. లబ్ధిదారులు తంగళ్ళపల్లి మండలంలోని గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయులకు వేతనాలు ఎక్కువ అనే వాక్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం


అచ్చ సుదర్శన్ అధ్యక్షులు కటుకోజ్వల సతీష్ ప్రధాన కార్యదర్శి

నడికూడ, నేటిధాత్రి: ఉపాధ్యాయులకు ఇచ్చే వేతనం దేశ భవిష్యత్తు క పెట్టుబడి నిన్న విద్యా కమిషన్ రాష్ట్ర ప్రభుత్వంకు అందించిన ఎడ్యుకేషన్ పాలసీ పర్ తెలంగాణ, 2026 సుదీర్ఘ రిపోర్టులో ఉపాధ్యాయులకు వేతనాలు మార్కెట్ ప్రమాణాలతో పోలిస్తే ఎక్కువగా ఉన్నాయి అనే వ్యాఖ్యానం పూర్తిగా అనుచితమైనది,వాస్తవాలకు విరుద్ధమైనది. అని నేడు పిఆర్టియుటిఎస్ నడికూడ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి లు అచ్చ సుదర్శన్, కటుకోజ్వల సతీష్ ఖండించడం జరిగింది.ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించే వ్యక్తులు.భవిష్యత్ తరాలను తీర్చిదిద్దే బాధ్యత వారి భుజాలపై ఉంటుంది. అలాంటి మహత్తర సేవ చేస్తున్న ఉపాధ్యాయుల జీతాలను లిఎక్కువ గా పేర్కొనడం వారి కృషిని తక్కువ చేసి చూపించే ప్రయత్నమే అవుతుంది.జీతాలు అనేవి సాధారణంగా ధరల పెరుగుదల (ద్రవ్యోల్బణం)కు అనుగుణంగా సవరించబడతాయి. నిత్యావసర వస్తువుల ధరలు, ఇంధన వ్యయం, గృహ వసతి ఖర్చులు వంటి అంశాలు పెరుగుతున్నప్పుడు ఉద్యోగుల జీవన వ్యయం కూడా పెరుగుతుంది. అందువల్ల జితాల్లో సవరణలు చేయడం సహజమైన పరిపాలనా ప్రక్రియ.ఇలాంటి పరిస్థితుల్లో ఉపాధ్యాయుల జీతాలను అత్యధికం గా పేర్కొంటూ రిపోర్ట్ లో పెట్టడం సముచితం కాదు. ఇది వారి వాస్తవ పరిస్థితులను, బాధ్యతలను, అర్హతలను పరిగణనలోకి తీసుకోని వ్యాఖ్యగా భావించవచ్చు.. వారు మార్కెట్ ప్రమాణాలను అని భావించిన పాఠశాలలు చెల్లించాల్సిన భత్యాలు తక్కువ చెల్లిస్తూ చేస్తున్న అన్యాయం గురించి మాట్లాడితే బాగుండేది.ఉపాధ్యాయులు కేవలం పాఠాలు చెప్పేవారే కాదు; భవిష్యత్ పౌరులను తీర్చిదిద్దే బాధ్యతను నిర్వహిస్తున్నారు. నాణ్యమైన విద్య ఇవ్వాలంటే ముందుగా ఉపాధ్యాయ వృత్తిని ఆకర్షణీయంగా, గౌరవప్రదంగా మార్చాలి. సరైన వేతనం ఇవ్వడం అనేది ఖర్చు కాదుఅది దేశ భవిష్యత్తులో పెట్టుబడి.సరైన మరియు గౌరవప్రదమైన జీతభత్యాలు ఉన్నప్పుడే నిష్ణాతులు, ప్రతిభావంతులు, తెలివైన యువత ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకునే అవకాశం ఎక్కువగా ఉంటుంది.వృత్తి స్థిరత్వం,ఆర్థిక భద్రత, సామాజిక గౌరవం ఈ మూడు అంశాలు కలిస్తే ఒక మంచి ఉపాధ్యాయ వ్యవస్థ ఏర్పడుతుంది. తక్కువ వేతనం, అధిక బాధ్యతలు ఉన్న వృత్తిని ప్రతిభావంతులు ఎంచుకోవడానికి ఆసక్తి చూపరు.ఫలితంగా విద్యా రంగంలో నాణ్యత తగ్గే ప్రమాదం ఉంటుంది.ఉపాధ్యాయులకు పదోన్నతులు సీనియారిటీ ద్వారా కాకుండా పారామీటర్ల ద్వారా అనడం అర్థరహితం,అవగాహన రాహిత్యం,సర్వీస్ రూల్స్ కు పూర్తి గా వ్యతిరేకం దాదాపు నియామకం అయిన కేడర్ లోనో లేక దాదాపు రెండు దశాబ్దాలు (సుమారు 20 సం రాలకు కూడా రాని పదోన్నతి )సర్వీస్ చేస్తే కానీ పదోన్నతి రాని ఉపాధ్యాయులకు పదోన్నతి సీనియారిటీ కాకుండా పారామీటర్ ల ఆధారంగా పదోన్నతి అనేదానిని పిఆర్ టియుటిఎస్ నడికూడ మండల శాఖ వ్యతిరేకిస్తుంది. హెచ్ఎం పోస్టులకు 50% నియామకం ద్వార నీయమించడాన్ని కూడా వ్యతిరేకిస్తున్నాం అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులకు ఒక పాఠశాలను సమర్థవంతంగా నడపగలరు అందుకే ప్రస్తుతం ఉన్న సర్వీస్ రూల్స్ ప్రకారం ప్రధానోపాధ్యాయుల పోస్టులనుకేవలం పదోన్నతి ద్వారా మాత్రమే భర్తీ చేస్తున్నారు అలాగే కొనసాగించడం సమంజసం అలాగే కొనసాగించాలని కోరుతున్నాము.తహసిల్దార్, ప్రిన్సిపాల్, పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తదితర పోస్టులు కు అనుభవం వలన ఇచ్చే పదోన్నతులు ఈ మార్పును పి ఆర్ టి యు టి ఎస్ నడికూడ మండల శాఖ వ్యతిరేకిస్తుంది ఉపాధ్యాయుల అర్హతల నిర్ణయ అధికారం ఎన్సిటిఇ కి ఉంది దానిని ఎలా మార్పు చేస్తారుఉపాధ్యాయుల అర్హతలకు సంబంధించి ఇండస్ట్రీ అనేది భారత ప్రభుత్వం స్థాపించిన జాతీయ స్థాయి విద్యా శిక్షణ సంస్థ సూచించిన విధంగా ప్రస్తుతం ఉన్న ఉపాధ్యాయులు కలిగి ఉన్నారు తదుపరి నియామకం కూడా వాటి ఆధారంగానే జరగాలని పి ఆర్టియుఎస్,నడికూడ మండల శాఖ డిమాండ్ చేస్తుంది.

# జహీరాబాద్ మండలంలో విచ్చల విడిగా బెల్టు షాపులు

▸▸ఆప్కారి శాఖ అలసత్వాన్ని సొమ్ము చేసుకుంటున్న వైన్స్ షాపులు, -ప్రతి గ్రామంలో ఒకటి నుండి నాలుగు, ఐదు బెల్టు షాపులు.

▸▸అధికారుల పర్యవేక్షణ ఎక్కడ





జహీరాబాద్, నేటిధాత్రి: జహీరాబాద్ నియోజకవర్గం జహీరాబాద్ తో పాటు మొగుడం పల్లి న్యాల్కల్ మండలాల వైన్ షాపుల నుండి నేరుగా బెల్టు షాపుల దుకాణాలకు మద్యం సరపర చేస్తున్నారు. ఆప్కారి వ్యవస్థ చూసి చూడనట్టుగా వదిలేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ ఆదేశాలు పక్కనపెట్టి, నేను పట్టిన కుందేలుకు మూడేకాలన్నట్టుగా, బెల్టు షాపుల, వైన్స్ దుకాణదారులు వ్యవహరిస్తున్న. తమకు ఏమీ తెలియదు అన్నట్టుగా అప్కారి శాఖ తమ కుర్చీలకే పరిమితం అవుతున్నారని ఆరోపణలు ఉన్నాయి.

**అధికారుల చూపు కరువు.. పుట్టగొడుగుల్లా వెలుస్తున్న బెల్ట్ దుకాణాలు......** జహీరాబాద్ నియోజకవర్గంలో మద్యం ఏరులై పారుతున్న అధికారుల అలసత్వంతో మద్యం మాఫియా గల్లికో బెల్ట్ షాపు ఏర్పాటు చేస్తూ, అందినకాడికి దండుకుంటున్నారు. నివాస గృహాలు,చిన్నచిన్న కిరాణా షాపులలో కావాల్సినంత మద్యం దొరుకుతుంది. వైన్ షాపులు, బార్లలో సమయం ప్రకారం మద్యం లభ్యమవుతుండగా బెల్టు షాపులలో 24 గంటలు మద్యం అందుబాటులో ఉంటుంది. ఎప్పుడంటే అప్పుడు,ఏ బ్రాండ్ అంటే ఆ బ్రాండ్ వైన్ షాపుల మాదిరిగా ఇళ్లలోనే లభ్యమవుతుంది. కిలోమీటర్ల మీటర్ల దూరంలోని వైన్ షాపులకు వెళ్లాల్సిన అవసరం లేకుండా 10 నుంచి 20 రూపాయలు ఎక్కువ ఇస్తే గ్రామం, తాండాలలోనే మద్యం దొరుకుతుంది. మద్యం వల్ల రాష్ట్ర ప్రభుత్వాలకు అధిక లాభాలు ఉండడం, మద్యం విక్రయాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుండటంతో వైన్ షాపుల నిర్వాహకులు ఇష్టారీతినా వ్యవహరిస్తున్నారు.సంబంధిత శాఖ అధికారులు తమ టార్గెట్లు చేరుకునేందుకు నిర్వాహకులు బెల్ట్ షాపులను ఏర్పాటు చేయిస్తూ అక్రమంగా మద్య అమ్మకాలు సాగించేలా ప్రోత్సహిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. వైన్ షాపుల నుండి ఎంఆర్పి ధరలకే కొనుగోలు చేస్తున్న బెల్టు షాపుల నిర్వాహకులు క్వార్టర్ పై 20 రూపాయలు అదనంగా వసూలు చేస్తూ అమ్మకాలు సాగిస్తున్నారు.

**అక్రమంగా సిట్టింగులు ఏర్పాటు.....** బెల్ట్ షాపుల్లో సిట్టింగ్ ఏర్పాటు చేస్తున్న పట్టించుకునే వారు లేరు. ఆహార పదార్థాలు తయారు చేస్తూ మందు బాబులకు అందజేస్తున్నారు. బార్ అండ్ రెస్టారెంట్ల మాదిరిగా బిల్ట్ షాప్ లో చికెన్, మటన్, గుడ్లు, ఆమ్లెట్ పదార్థాలను వండి అందజేస్తున్నారు.

**నిద్రావస్థలో అబ్కారీ శాఖ....** విచ్చలవిడిగా బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయాలు కొనసాగుతున్న అబ్కారీ శాఖ అధికారులు చూసి ఉన్నట్లు వ్యవహరిస్తున్నారు. అడ్డూ అదుపు లేకుండా అక్రమంగా మద్యం విక్రయాలు జరుగుతున్న పట్టించుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి. అధికారుల నిర్లిప్తతతో మద్యం కల్తీ కూడా జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. ముఖ్యంగా బెల్టు షాపుల్లో కర్ణాటక నుండి తీసుకువచ్చిన కల్తీ మద్యం అమ్ముతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కల్తీ మద్యం కారణంగా ప్రజలు అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉంది, అయినా అధికారులు పట్టించుకున్న పాపాన పోవడం లేదు. వైన్ షాపులు, బెల్ట్ షాపు నుండి మామూలు అందుకుంటున్నారన్న బహిరంగ ప్రచారం జరుగుతుంది. బెల్టు షాపుల, అక్రమ మద్యం సరఫరా వివరాలు సిఐ, ఎస్సై లకు సమాచారం ఇద్దామంటే అసలు అధికారులు ఫోన్ లిఫ్ట్ చెయ్యరనేది ప్రజల ఆరోపణ. అన్ని వైన్ షాపుల నుండి ఆటోలు, ద్విచక్ర వాహనాలపై కాటన్ల కొద్దీ మద్యం బెల్ట్ షాపులకు తరలుతున్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. అధికారులకు బెల్ట్ షాపుల గురించి, వాహనాలపై అక్రమ మద్యం తరలింపు తెలిసిన ఎందుకు పట్టించుకోవడం లేదు? ఎక్సైజ్ అధికారులపై పై అధికారులకు పిర్యాదు చేసిన కనీసం చలనం లేకపోవడంతో జిల్లా అధికారులు కూడ మామూలు మత్తులో ఉన్నట్లు ప్రజలు గుసగుసలాడుతున్నారు

# పోలీస్ వారి ఆధ్వర్యంలో డ్రైవర్ల ఉచిత వైద్య శిబిరానికి అపూర్వస్పందన.


కల్వకుర్తి, నేటిధాత్రి: కల్వకుర్తి ఫిబ్రవరి 27 శుక్రవారం కల్వకుర్తి సబ్ డివిజన్ పోలీస్ వారి ఆధ్వర్యంలో డ్రైవర్లకు , టీఎస్జీవోస్ అధ్యక్షులు వెంకటేశ్వర్ ,లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.

జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రైవర్లందరికీ ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని డి.ఎస్.పి వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రైవర్లు అంటే ఈ సమాజాన్ని నడిపే రథచక్రాలాంటి వారని, వారి కళ్ళు ఆరోగ్యంగా ఉంటే సగం ప్రమాదాలను నివారించినట్టే అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐలు, రఘువీర్ రెడ్డి, ఎస్సైలు మాధవరెడ్డి, కురుమూర్తి, వీరబాబు, పోలీస్ సిబ్బంది, డ్రైవర్లు పాల్గొన్నారు.

# వార్డుల్లో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరిస్తాం

▸▸చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్....

▸▸వార్డు కౌన్సిలర్లుతో కలిసి వార్డులు పర్యటన



నర్సంపేట, నేటిధాత్రి: వార్డులల్లో పేరుకుపోయిన ప్రతీ సమస్యలను పరిష్కరిస్తామని నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ అన్నారు.నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు కౌన్సిలరు వైస్ చైర్మన్ గంధం నరేందర్, 8వ వార్డు కౌన్సిలరు దొంగల రజిత, 23వ వార్డు కౌన్సిలరు వేల్పుల శ్రీలతలతో కలిసి శుక్రవారం ఉదయం చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ పర్యటించారు. చైర్ పర్సన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు 7వ వార్డు, 8వ వార్డు తోపాటు 23వ వార్డులో పర్యటించి వార్డుల సమస్యలను తెలుసుకుంటూ వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు.అసంపూర్తిగా ఉన్న మురుగునీటి కాలువలను నిర్మించి వార్డులలో ఎలాంటి సమస్య లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు.సీసీ రోడ్ల నిర్మాణము చేసి పారిశుధ్య సమస్య లేకుండా నిరంతరము వార్డులో మున్సిపల్ కార్మిక సిబ్బందితో పరిష్కరిస్తామని అన్నారు.ఎమ్మెల్యే మాధవరెడ్డి సహకారంతో పార్టీలకు అతీతంగా వార్డుల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కాట భాస్కర్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు మాదాసి రవి, బాణాల ప్రసన్న-శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు ఆఫీసర్లు, వార్డు జవాన్లు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# టేకుమట్లలో పనిచేయని ఆధార్ సేవ కేంద్రం

▸▸ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ.

▸▸టేకుమట్లలో ఆధార్ కేంద్రం ఉన్నట్టా? లేనట్టా?






భూపాలపల్లి, నేటిధాత్రి: టేకుమట్ల మండలకేంద్రం తహాశిల్దార్ కార్యాలయంలోని ఆధార్ కేంద్రం ఉన్నట్టా? లేనట్టా? అని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆధార్ సేవా కేంద్రం వల్ల చిట్యాల, మొగుళ్లపల్లి మండలాలకు వెళ్లే అవసరం లేకుండా టేకుమట్ల లోనే ఆధార్ అన్ని పనులు చేసుకోవచ్చు అనే ఆశలో ఉన్న వారి ఆశలు నిరాశలు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆధార్ కేంద్రం నిర్వాహకులు గత కొన్ని రోజులుగా తీయడం లేదని,ఆధార్ అప్ డేట్ కోసం వచ్చే వృద్ధులు, చిన్న పిల్లలు ఆధార్ కేంద్రం చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నారని, గత్యంతరం లేక అనేక ఇబ్బందులు పడుతూ మళ్ళీ చిట్యాల, మొగుళ్లపల్లి మండలాలకు వెళ్లాల్సిన పరిస్థితి దాపురించిందని సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని,ఇకనైనా అధికారులు వృద్ధులు, చిన్న పిల్లల ఇబ్బందులను గుర్తించి ఆధార్ కేంద్రం తెరిచే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు

# మిషన్ భగీరథ పైపులైన్ మరమ్మతులు కోహీర్ లో పనులు ప్రారంభం



జహీరాబాద్, నేటిధాత్రి: సంగారెడ్డి జిల్లా, జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని కోహీర్ గ్రామంలో మిషన్ భగీరథ పైపులైన్లకు మరమ్మతుల పనులు ప్రారంభమయ్యాయి. గత ఆరు నెలలుగా నీటి లీకేజీ సమస్యతో బాధపడుతున్న మూడవ వార్డులో, నూతనంగా ఎన్నికైన వార్డు కౌన్సిలర్ శ్రీకాంత్ పర్యవేక్షణలో అధికారులు పనులు చేపట్టారు. గ్రామంలోని స్తంభాలకు వీధి దీపాలు, మురుగు కాలువలు, నీటి సరఫరా వంటి ఇతర సమస్యలపై దృష్టి సారించి అభివృద్ధి చేస్తామని కౌన్సిలర్ తెలిపారు. వార్డులో ఏ విధంగా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరిస్తామన్నారు,

# జహీరాబాద్ నియోజకవర్గం లో రోడ్ల దుస్థితిపై అత్యవసర విజ్ఞప్తి



జహీరాబాద్, నేటిధాత్రి: సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని ఝరాసంగం మండల మేధాపల్లి గ్రామం నుండి దిగ్వాల్ వరకు గత 15 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలోని రోడ్లు మరమ్మత్తులు లేక చాలా చెడ్డ పరిస్థితిలో ఉన్నాయి. దీంతో ప్రజలు, వాహనదారులు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఝరాసంగం నుంచి దిగ్వాల్ వరకు రోడ్డు పూర్తిగా దెబ్బతింది. ఎన్నిసార్లు చెప్పినా ఇప్పటివరకు సరైన చర్యలు తీసుకోలేదు.గత 10 సంవత్సరాల భారతీయ రాష్ట్రీయ సమితి పాలనలో మాత్రమే కాకుండా, ప్రస్తుత ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తెలంగాణ ప్రభుత్వంలో కూడా సమస్య పరిష్కారంలో ఎలాంటి పురోగతి కనిపించడం లేదు.అందువల్ల వెంటనే రోడ్లను బాగుచేసే పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులను మనవి చేస్తున్నాము.

# ఆర్టీసీ బస్సు సర్వీసును కలెక్టర్ జిల్లా ఎస్పీ తో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్



గణపురం, నేటిధాత్రి: గణపురం మండలం కేంద్రంలోబస్ స్టేషన్లో గణపురం నుండి హైదరాబాద్‌కు (వయా ములుగు) వెళ్లే ఆర్.టీ.సీ బస్ సర్వీసును జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ , జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ గార్లతో కలిసి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు జెండా ఊపి ప్రారంభించారు. బస్ స్టేషన్ నుండి పోలీస్ స్టేషన్ వరకు బస్ లో ప్రయాణం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,

గణపురం మండల ప్రజల దీర్ఘకాలిక ఆకాంక్ష నెరవేరిన సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.

గ్రామీణ ప్రాంత ప్రజలకు హైదరాబాద్ వంటి మహానగరానికి నేరుగా ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు అత్యవసర వైద్య అవసరాల

కోసం వెళ్లే వారికి ఎంతో ఉపయోగం కలుగుతుందని తెలిపారు.ములుగు మార్గంగా ఈ సర్వీస్ నడవడం వల్ల మార్గమధ్యంలోని గ్రామాల ప్రజలకు కూడా ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం రవాణా రంగాన్ని మరింత బలోపేతం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆర్టీసీ అధికారులు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# జై భీం డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ


జెన్కో చీఫ్ ఇంజనీర్ చిట్టప్రగడ ప్రకాష్

గణపురం, నేటిధాత్రి: గణపురం మండలం చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ జై భీం డైరీ 2026 కాలమానం ఆవిష్కరణ రోజు కెటిపిపి లో చీఫ్ ఇంజనీర్ చిట్టాప్రగడ ప్రకాష్ గా చేతుల మీదుగా తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జై భీం డైరీ 2026 కాలమానం ను వ్యవస్థాపకులు సెక్రటరీ జనరల్ మాతంగి శ్రీనివాస్ ఆదేశానుసారం కెటిపిపి రిజినల్ ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి రాజేందర్ ఆద్వర్యంలో ఆవిష్కరణ చేశారు అనంతరం సూపరింటెడింగ్ ఇంజిన్ అడ్మిన్ మురళి మోహన్ కి జై భీం డైరీ కాలమానం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో కెటిపిపి రీజినల్ కమిటీ సభ్యులు అల్లూరి సంపత్, అజ్మీర జయరాం, సింగారపు సురేష్, బెజ్జల రాజేందర్, గుర్రం నర్సయ్య, బీరెల్లి కొమురయ్య,జర్పుల సమ్మయ్య, మహిళా సభ్యులు ఎ. నిహారిక, గౌతమి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు

# ఆర్యవైశ్యులకు అన్యాయం జరిగినందుకు మార్కెట్ డైరెక్టర్ పదవికి రాజీనామా.



**కల్వకుర్తి, నేటిదాత్రి:** కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవికి రాజీనామా చేసినట్లు డైరెక్టర్ దాచేపల్లి శ్రీనివాసులు చెప్పారు. రాజీనామా పత్రాన్ని మార్కెట్ జిల్లా అధికారులతో పాటు మార్కెట్ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్ కు శుక్రవారం అందించానన్నారు.
మున్సిపాలిటీ ఎన్నికలలో ఆర్యవైశ్యులకు కాంగ్రెస్ పార్టీ నుండి ఒక స్థానం కేటాయించకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా 17వ వార్డు నుండి పోటీ చేశానన్నారు. కాంగ్రెస్ బీఫామ్ ఇవ్వాలని కోరితే డైరెక్టర్ పదవి ఇచ్చాము. ఇంకా ఏమి ఇవ్వాలే అనే రీతిలో పార్టీలోని ఎన్నికల ఇంచార్జ్ బృంగి ఆనంద్ కుమార్ నిరాకరించారు. ఈ వార్డు తోటి సంబంధంలేని 15వ వార్డుకు సంబంధించిన షానవాస్ కాన్ కు బి ఫామ్ ఇవ్వటం జరిగింది. అంతేకాకుండా ఇన్చార్జ్ ఆనంద్ కుమార్ కు అతని భార్యకు ఒకే ఇంటిలో రెండు బీ ఫామ్ ఇవ్వడం జరిగిందని. కల్వకుర్తిలోని మరి ఎఆర్యవైశ్యునికి టికెట్ ఇవ్వకపోవడంతో మనస్థాపానికి గురయ్యాను అన్నారు. ఆర్యవైశ్యులు అంటే అంత చిన్నచూపా అని ఆందోళన వ్యక్తం చేశారు. తనకు ఈ పదవి తృణప్రాయం అన్నారు. మార్కెట్ డైరెక్టర్ పదవికి రాజీనామా చేసినట్లు దాచేపల్లి శ్రీనివాసులు విలేకరులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో గంధం ప్రసాద్, గంప శ్రీనివాస్, పూరి వజ్ర లింగం తదితరులు కలిసి రాజీనామా పత్రం మార్కెట్ చైర్మన్ కు అందజేశారు.

# ప్రభుత్వ విధివిధానాలు లాభసాటి వ్యవసాయాన్ని ప్రోత్సహించే విధంగా ఉండాలి

- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కోశాధికారి డి.జి.నరేందర్ ప్రసాద్....
- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కౌన్సిల్ సమావేశం...
- రైతన్న డైరీ 2026 ఆవిష్కరణ



**మేడ్చల్, నేటిధాత్రి:** ప్రభుత్వ విధివిధానాలు లాభసాటి వ్యవసాయాన్ని ప్రోత్సహించే విధంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కోశాధికారి డి.జి.నరేందర్ ప్రసాద్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కౌన్సిల్ సమావేశం శుక్రవారం మేడ్చల్ – మల్కాజ్గిరి జిల్లా శామీర్ పేట్ మున్సిపల్ డివిజన్ 300 లోని క్రాంతి భవన్ లో సంఘం జిల్లా కోశాధికారి, పుంజూరి చంద్రయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కోశాధికారి డి.జి.నరేందర్ ప్రసాద్ రైతు సంఘం ప్రతి సంవత్సరం రైతన్న డైరీ ద్వారా తెలంగాణలోని మాగాని, మెట్ట, అన్ని ప్రాంతాలలో ఖరీఫ్, రబీ, అన్ని కాలాలలో ఏ పంటలు ఎప్పుడు వేయాలి, పంటలకు సేంద్రియ ఎరువుల వాడకంపై తక్కువ మోతాదులో అవసరాన్ని బట్టి ఏ రసాయనిక ఎరువులు వాడాలి, ఏ తెగులుకు ఏ మందులు వాడాలో మొదలగు అంశాలతో రైతన్న డైరీని రైతాంగానికి కరదీపికగా ఉపయోగపడాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన విత్తనముసాయిదా చట్టం 2025, విద్యుత్ సవరణ చట్టం 2025. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం క్షుణ్ణంగా పరిశీలించి, మేధావులతో అధ్యయనం చేసి సవరణలను ప్రతిపాదనలను కేంద్రానికి పంపించాలని, రైతులకు ఆమోదయోగ్యమైన విధివిధానాలను లాభసాటి వ్యవసాయాన్ని ప్రోత్సహించే విధంగా ఉండాలని తెలియజేశారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధును, రైతు బీమా కొరకు బడ్జెట్లో కేటాయింపులు జరిపి తక్షణమే కొనసాగించాలన్నారు. మేడ్చల్ జిల్లాలోని అత్యధిక సాగు చేయబడుతున్న ఉద్యానవన పంటలకు ప్రోత్సాహకాలు, విత్తనాలు, రైతు వేదికల ద్వారా రైతులను చైతన్య పరుస్తూ, రాష్ట్ర ప్రభుత్వం చే ఆమోదించబడిన ఎరువులను వ్యవసాయదారుల సేవా సహకారం ద్వారా రైతులకు అందించాలని డిమాండ్ చేశారు. సమావేశం అనంతరం వ్యవసాయదారుల సేవా సహకార సంఘం శామీర్ పేట్ కార్యాలయం వద్ద మూడుచింతలపల్లి రైతు ఇలసాగరం సత్యనారాయణ చేతులమీదుగా రై

# బిపిఆర్పి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నూతన ప్రాంతాల డివిజన్ కమిటీ ఏర్పాట్లు



**నర్సంపేట, నేటిధాత్రి:** ప్రజా ఉద్యమాల కు నిలయమైన కిల వరంగల్ పడమటి కోట ప్రాంతంలో.. దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం ( డిబిఆర్పి) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నూతన ప్రాంతాల విస్తరణ కార్యక్రమం తో పాటు డివిజన్ కమిటీల ఏర్పాటు కార్యక్రమం నిర్వహించడం జరిగింది దళిత బహుజన రాజ్యాధికారం కొరకు పోరాటం రాష్ట్ర కమిటీ ముఖ్య సలహాదారులు . సామాజిక ప్రజాసాంస్కృతిక సంఘాల ఐక్యవేదిక కన్వీనర్. సామాజిక జనం పాట కవి గాయకుడు కళాకారుడు బి కే బొడ్డు కుమారస్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో.... దళిత బహుజన రాజ్యాధికారం కోసం పోరాటం డిబిఆర్పి రాష్ట్ర కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు ఇమ్మడి బాబు. పాల్గొని ఈ విధంగా మాట్లాడినారు భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో.. నూటికి 85% అత్యధిక జనాభా గలిగిన దళిత బహుజన బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల అభ్యున్నతి కోసం రాజ్యాధికారమే ఏకైక మార్గంగా మాయి డిబిఆర్పి సంస్థ కృషి చేస్తుందని తెలియజేసినారు జ్యోతిరావు పూలే అంబేద్కర్ ఆలోచనలను ప్రజల వద్దకు తీసుకెళ్లి చైతన్యవంతం చేస్తున్న క్రమంలో డిబిఆర్పి సంస్థ యొక్క కారకల్పాల ద్వారా వరంగల్ నగరంలో. డివిజన్ల వారీగా కమిటీలు వేస్తూ సంస్థ అభివృద్ధి కోసం నూతన ప్రాంతాలను విస్తరిస్తూ...సమీకరిస్తూ.. ఐక్యత దిశగా ప్రయాణిస్తున్నామని కొనియాడారు అందులో భాగంగానే రేపు జరగబోయే గ్రేటర్ మున్సిపల్ ఎలక్షన్లో అన్ని డివిజన్లో మా అభ్యర్థులను పోటీలో పెట్టి గెలుపు కోసంపోరాడుతామన్నారు మరో అతిథి మహిళా ఉద్యమ నేత డిబిఆర్పిమహిళ విభాగం రాష్ట్ర కమిటీ కన్వీనర్ శ్రీమతి ఎండి రజియా మాట్లాడుతూ దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం మా మా సంస్థ రాష్ట్ర కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు గౌరవనీయులు ఇమ్మడి బాబన్న ఆదేశం మేరకు. వరంగల్ నగరంలో జరగబోయే గ్రేటర్ మున్సిపల్ ఎన్నికల్లో మా అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని తెలియజేశారుఅందుకు మహిళల హక్కుల కోసం మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టే విధంగా మేము సమాజంలో పోరాడుతాం గరీబోళ్లకి కావలసిన కూడు గూడు నీడ ప్రయోజనాల కోసం ప్రభుత్వాలపై నిలదీస్తూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మరో ఇద్దరు వక్తలు. మహాత్మ జ్యోతిబాపూలే సామాజికన్యాయవేదిక వ్యవస్థాపక నాయకులు కెడాల ప్రసాద్ గారు ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ గడ్డం శరత్ మరియు డిబిఆర్పి వరంగల్ జిల్లా కో కన్వీనర్ ఎన్ .కరీం బాబా పాల్గొని పేద ప్రజల హక్కుల కోసం రాజ్యాంగపరమైన చట్టబద్ధమైన పోరాటాలు నిర్వర్తిస్తూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతామని కొనియాడినారు ఈ కార్యక్రమానికి స్థానిక దళిత బహుజన ఉద్యమాల నేతలు బెల్లంకొండ కరుణాకర్ బోటు కాల రమేష్ నలగంటి చిన్ని యాకూబ్ పువ్వుల కన్నయ్య పుట్ట భాస్కర్ తెలంగాణమున్నూరు కాపు ఉద్యమ నేత కుమారస్వామి. డిబిఆర్పి 18 వ డివిజన్ కన్వీనర్ కందిబండ ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు

# సిపిఎం పార్టీ ధర్నా కులహంకార దిష్టిబొమ్మ దహనం



**యాదగిరిగుట్ట, నేటిధాత్రి:** నాగర్ కర్నూల్ జిల్లా కొమ్మెర గ్రామంలో రెండు నెలల చిన్నారి హత్యను నిరసిస్తూ సిపిఎం పార్టీ యాదగిరిగుట్ట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కుల దురహంకార దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి నూకల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ కుమ్మర గ్రామంలో మల్లన్న జాతర సందర్భంగా గణేష్ మౌనిక కూతురు దైవదర్శనం కోసం లైన్ లో నిలబడ్డ సందర్భంలో ఎస్సీ బీసీలు వచ్చారని కుల దురాహంకారులు వారిపై దాడి చేసి రెండు నెలల పసిపాపను హత్య చేసి వారం రోజులు గడుస్తున్న పోలీసు యంత్రాంగం చూసి చూడనట్లు వ్యవహరిస్తుందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి నిందితులను కఠినంగా శిక్షించాలని చిన్నారి కుటుంబానికి భద్రత కల్పించాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు జూకంటి పౌలు, ఎస్.కె షరీఫ్, ఈశ్వర్ రెడ్డి, సీసా శ్రీనివాస్, బొజ్జ సాంబేష్ రజక సంఘం జిల్లా నాయకులు బొజ్జ శ్రీనివాస్ ఓబీసీ కాంగ్రెస్ సెల్ అధ్యక్షులు నమిలి శ్రీశైలం రజక సంఘం మండల అధ్యక్షుడు రాస మల్ల నరేష్ రజక సంఘం నాయకులు బిక్షపతి రజక సంఘం పట్టణ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

# మోకాళ్ల నొప్పులను నిర్లక్ష్యం చేయవద్దు

**మెడికవర్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ రాకేష్**




**సిరిసిల్ల టౌన్, నేటిధాత్రి:** సిరిసిల్ల పట్టణ కేంద్రంలోని ఈరోజు ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మెడికవర్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ రాకేష్ మాట్లాడుతూ.. మోకాళ్ల నొప్పులు ప్రస్తుతం వయోవృద్ధులకే కాకుండా యువతలో కూడా అధికంగా కనిపిస్తున్నాయని తెలిపారు. ఎక్కువసేపు నిలబడటం, అధిక బరువు, క్రీడలలో గాయాలు, కాల్షియం లోపం వంటి కారణాల వల్ల ఈ సమస్యలు వస్తాయని చెప్పారు. ప్రారంభ దశలోనే వైద్యం తీసుకుంటే శస్త్రచికిత్స అవసరం లేకుండా మందులు, ఫిజియోథెరపీ ద్వారా నయం చేసుకోవచ్చన్నారు. మోకాళ్లలో వాపు, కదిలించేటప్పుడు చప్పుళ్లు రావడం, మెట్లు ఎక్కేటప్పుడు నొప్పి వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదన్నారు. సమస్య తీవ్రమైతే ఆర్థోస్కోపీ వంటి ఆధునిక చికిత్సలతో వేగంగా కోలుకునే అవకాశముందని వివరించారు. ప్రస్తుతం మెడికవర్ ఆసుపత్రిలో ఆధునిక పరికరాలతో తల నుంచి పాదాల వరకు అన్ని రకాల శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆరోగ్యకరమైన ఆహారం, నియమిత వ్యాయామం, బరువు నియంత్రణతో మోకాళ్ల సమస్యలను తగ్గించుకోవచ్చని సూచించారు. మెడికవర్ ఆస్పత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఎమర్జెన్సీ మెడిసిన్ డాక్టర్ సత్యనారాయణ, మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, లక్ష్మీరాజం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# స్విమ్స్ కార్మికులకు అధికారులు ఇచ్చిన హామీలు అమలు చేయాలి...

**రిలే నిరాహారదీక్షలలో ప్రారంభంలో సీఐటీయూ నేతల డిమాండ్...**

**టీటీడీ ఈఓ జోక్యం చేసుకుని న్యాయం చేయాలి...**



**తిరుపతి, నేటిధాత్రి:** తిరుపతిలోని స్విమ్స్ డైరెక్టర్ కార్యాలయం ముందు నేడు స్విమ్స్ కార్మికులు రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు. ఈ దీక్షలను సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి పూలమాల వేసి ప్రారంభించి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. స్విమ్స్‌లో పనిచేస్తున్న సుమారు 800 మంది కార్మికుల న్యాయమైన సమస్యలను సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉంచడం సరికాదని, అధికారులిచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. టీటీడీ ఈఓ ముద్దాడ రవిచంద్ర న్యాయం చేయాలని కోరారు. గత నాలుగు సంవత్సరాలుగా కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం అధికారుల చుట్టూ తిరుగుతూ పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ పరిష్కారం చూపలేదన్నారు. గత సంవత్సరం జూన్ నెలలో ఆందోళనలు నిర్వహించిన సందర్భంలో మూడు నెలల్లో సమస్యలు పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చి తొమ్మిది నెలలు పూర్తయినా అమలు చేయలేదని విమర్శించారు. ఈ నేపథ్యంలోనే కార్మికులు మరోమారు రిలే నిరాహార దీక్షలకు దిగాల్సి వచ్చిందన్నారు. కందారపు మురళి మాట్లాడుతూ కార్మికులు ఏళ్ల తరబడి అధికారులను కలిసి చర్చలు జరిపినా ఫలితం లేకపోవడం బాధాకరం. మూడు నెలల గడువు కోరిన అధికారులు తొమ్మిది నెలలు గడిచినా హామీల అమలులో ముందడుగు వేయలేదన్నారు. పేద కార్మికుల సమస్యలను నిర్లక్ష్యం చేయడం సమంజసం కాదని అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలియజేయడానికి కార్యాలయ ప్రాంగణంలో అవకాశం లేకుండా భారీ వాహనాలు, అంబులెన్స్‌లు, బస్సులు, కార్లు నిలిపి నిర్బంధ వాతావరణం సృష్టించడం తగదన్నారు. కష్టపడి పనిచేసే కార్మికులు కూర్చొని తమ గళం వినిపించుకునే హక్కును హరించడం అన్యాయమని తెలిపారు. కార్మికులు చేయని తప్పులకు వార్డుబాయ్‌లుగా పనిచేస్తున్న వారిని శానిటేషన్ వర్కర్లుగా చూపించి వేతనాలు పెరగకుండా చేయడం, కార్పొరేషన్ ద్వారా అందాల్సిన సౌకర్యాలు నిరాకరించడం అన్యాయమని అన్నారు. యాజమాన్యం చేసిన తప్పులను సరిచేసుకుని టీటీడీ బోర్డు సమావేశంలో స్విమ్స్ కార్మికుల సమస్యలను సానుకూలంగా చర్చించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పోరాట తీవ్రత మరింత విస్తరించే పరిస్థితి తలెత్తుతుందని స్పష్టం చేశారు. రిలే నిరాహార దీక్షలో జి. రవి, ఎన్. వెంకటేష్, పి.వి. మునికృష్ణ, మారిముత్తు, జే. బాలకృష్ణ, పి. కోటయ్య, బి. రమేష్, రవీంద్రబాబు, ఎ. కుమార్, వి. సూరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టి. సుబ్రహ్మణ్యం, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎస్. జయచంద్ర, సిఐటియు నేతలు జి. బాలసుబ్రమణ్యం, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి ఎన్. మాధవ్, సిఐటియు నగర అధ్యక్షురాలు పి. బుజ్జి, స్విమ్స్ కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. వేణుగోపాల్, ఆటో యూనియన్ నగర కార్యదర్శి జి. వాసు, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి ఈ.ఎస్. కుమార్, ఎం. నరేంద్ర, స్విమ్స్ కార్మికులు గోపి, వెంకటేష్, మునేంద్ర, రాజా, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు..

# దేవాలయాల శంకుస్థాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే



**శివాలయం, రామాలయం, హనుమాలయం, పునర్నిర్మాణం**





**కేసముద్రం, నేటిధాత్రి:** కేసముద్రం మున్సిపాలిటీ కేసముద్రం విలేజ్ లో ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేపడుతున్న సందర్భంగా శుక్రవారం శివాలయం, రామాలయం, హనుమాలయం, గణపతి ఆలయం, నవగ్రహాల పునర్ ప్రతిష్టాపన కొరకు శుక్రవారం శంకుస్థాపన శుభ ముహూర్తం జరిపించిన ప్రభుత్వ ఆగమన శాస్త్ర సిద్ధాంతి లక్కావతుల విజేందర్ సిద్ధాంతి ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆలయాల నిర్మాణం కొరకు శంకుస్థాపన కార్యక్రమం జరగగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఆలయాల శంకుస్థాపనలు చేయడం జరిగింది, ఈ ఆలయాల నిర్మాణం కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మురళి నాయక్ ,కృషితో ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించి కేసముద్రం విలేజ్ లో ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆలయాల నిర్మాణం కొరకు ప్రభుత్వం నుండి ఒక కోటి రూపాయల పై చిలుకు నిధులు కేటాయించినందుకు కేసముద్రం ప్రజలు ఎంతో అదృష్టం చేసుకున్నారని అన్నారు.
ఈ ఆలయాల శంకుస్థాపనలో నేను పాలుపంచుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నానని ఆలయాల నిర్మాణం ఎలాంటి ఆటంకాలు లేకుండా సజావుగా జరిగిపోవాలని అనుకున్న సమయానికి నిర్మాణాలు పూర్తి కావాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. కేసముద్రం ప్రజలు భక్తి భావం పట్ల ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. మొదట 50 లక్షల రూపాయలతో నిర్మాణం చేపట్టాలనుకున్న తదుపరి మరిన్ని నిధులు కేటాయించేలా చొరవ చూపినందుకు ఆలయాల నిర్మాణం అనుకున్న దానికంటే చాలా అంగరంగ వైభవంగా నిర్మాణం జరుగుతుందని ప్రజలు కొనియాడుతున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న, వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమ నాగేశ్వరరావు, వార్డు కౌన్సిలర్లు కనుకుల సుభద్ర రాంబాబు, వేముల భారతి శ్రీనివాస్ రెడ్డి, మేకల శారద సురేష్ యాదవ్, తరాల అర్చన వీరేష్ యాదవ్, వల్లందాస్ ఉమా రవి, బానోత్ విజయ భద్రు, తేజావత్ కిషోర్, మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మహిళా భక్తులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సమస్యల పరిష్కారానికి పెద్ద పీట



**అలియాబాద్ చైర్ పర్సన్ కంటం శిరీష కృష్ణారెడ్డి లాల్ గాడిమలక్ పేట్ లో పాలకవర్గ సభ్యుల పర్యటన**

**మేడ్చల్, నేటిధాత్రి:** ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్ద పీట వేస్తున్నట్లు అలియాబాద్ చైర్ పర్సన్ కంటం శిరీష కృష్ణారెడ్డి అన్నారు. అలియాబాద్ పురపాలక సంఘం లాల్ గడిమలక్ పేట్ వార్డు లో శుక్రవారం మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కన్ రెడ్డి మాలతి మాధవరెడ్డి , కౌన్సిలర్లతో కలసి పర్యటించి మంచినీటి సమస్య, మురికి నీటి సమస్య, రోడ్ల సమస్య లపై వార్డులలో సందర్శించి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ మంచి నీటి సమస్యపై నూతన బోర్లు వేయించడం, వార్డు లో పెద్ద మోరీ పనులు చేయించడం, పలు వార్డు లో అవసరమైన చోట్ల కొత్త పైపు లైన్లు, బోర్లు ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ కన్ రెడ్డి మాలతి మాధవ రెడ్డి, కౌన్సిలర్ కౌన్సిలర్ కైరా గణేష్, బండారి మౌనిక బాబు, తలారి స్వప్న రామ్ ప్రసాద్, చిదు వనజ శ్రీనివాస్ రెడ్డి, కమిషన్ చంద్ర శేఖర్, ఏఈ సన, మాజీ సర్పంచ్ చిదు శ్రీనివాస్ రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# మెట్పల్లి పట్టణంలో మున్సిపల్ కమిషనర్ పదవి విరమణ



**మెట్‌పల్లి, నేటిధాత్రి:** మున్సిపల్ కమిషనర్ టి. మోహన్ పదవి విరమణ ముగుస్తున్నందున వెంకట్ రెడ్డి గార్డెన్ నందు మున్సిపల్ కమిషనర్ పదవి విరమణ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ కలెక్టర్ ఎల్ బి రాజా గౌడ్ డి.ఎస్.పి రాములు , పిడి డి.ఆర్.డి.ఎ రఘువరన్ , సీఐ అనిల్ కుమార్ , ఎస్సై కిరణ్ కుమార్ , కోరుట్ల నియోజక వర్గ ఇంచార్జి జువ్వాడి. నర్సింగారావు మున్సిపల్ చైర్మన్ లింబాద్రి , వైస్ చైర్మన్ ఓంకారి నవీన్ అన్ని వార్డుల కౌన్సిలర్లు, జగిత్యాల, కోరుట్ల, రాయికల్, ధర్మపురి, చొప్పదండి మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.మోహన్ దంపతులను కోరుట్ల నియోజకవర్గం ఇన్చార్జి జువ్వాడి నరసింగరావు ఘనంగా సన్మానం చేసినారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మెట్ పల్లి పట్టణంలో కమిషనర్ గా పట్టణ అభివృద్ధికి ఎంతో పాటుపడ్డారని ఆయన మన పట్టణానికి చేసిన సేవలు పట్టణ ప్రజలు మరువలెనివని, ఆయన పదవి విరమణ పొందడం బాధాకరమని కానీ ప్రతి ఒక్క ఉద్యోగికి పదవి విరమణ ఉంటుంది కాబట్టి ఆయన పదవి విరమణ చేయడం జరిగిందని అన్నారు. డిఎస్పి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో చురుకుగా పనిచేసి, ఆయన కృషి వల్ల మున్సిపల్ ఎలక్షన్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరగాయని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, పుర ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, మెప్మా సిబ్బంది, పట్టణ ప్రజలు మరియు పాత్రికేయ మిత్రులు అందరూ పాల్గొన్నారు.

# ముత్యంపేట గ్రామంలో మహిళా సంఘ భవనాలకు జువ్వాడి నర్సింగ్ రావు ఆధ్వర్యంలో భూమి పూజ



**మెట్‌పల్లి , నేటిధాత్రి:** మల్లాపూర్ మండలం ముత్యం పేట గ్రామంలో మహిళ సంఘ ల భవనాలకు మరియు (గ్రామ పంచాయతీ నూతన బిల్డింగ్ కు ఎస్ డి ఎఫ్ నిధులనుండి 10 లక్షల రూపాయలు) నిధులు మంజూరు చేసి కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించిన మన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు. కార్యక్రమంలో సర్పంచ్ తేలు నరేష్. ఉప సర్పంచ్ వంగ పోతయ్య. వార్డు సభ్యులు మహిళలు కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉదయభాను చీబ్ ను వెంటనే విడుదల చేయాలి.

▶▶ యూత్ కాంగ్రెస్ డిమాండ్.

**చిట్యాల, నేటిదాత్రి:** యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్ ని వెంటనే విడుదల చెయ్యాలని డిమాండ్ చేసిన యువజన కాంగ్రెస్ భూపాలపల్లి జిల్లా యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండ శ్రీకాంత్ భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాల మేరకు చిట్యాల మండలం కేంద్రం లో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు అల్లకొండ కుమార్‌లి ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఓరుగంటి మహిపాల్ రెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండ శ్రీకాంత్ హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ,యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్ ని ఢిల్లీ పోలీసులు అరెస్టు చేయడం బాధాకరం. ఢిల్లీలో జరిగిన ఏఐ సమ్మిట్‌లో నిరసన తెలిపినందుకు అరెస్టు చేశారు. ఉదయ్ భాను చిబ్ తో పాటు మరో 7 మందిని అరెస్టు చేసి పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేయడం దుర్మార్గమని తెలిపారు యువజన కాంగ్రెస్ పక్షాన ఈ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని అని తెలిపారు. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి ఉందని, ఈ అరెస్టు రాజ్యాంగ విరుద్ధమని మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఉదయ్ భాను చిబ్‌ను వెంటనే విడుదల చేయాలని యూత్ కాంగ్రెస్ తరుపున డిమాండ్ చేశారు. యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండ శ్రీకాంత్ మాట్లాడుతూ కేంద్రం లోనీ బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యం ఖుని చేస్తూ ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు చేస్తూ రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి ప్రజల పక్షాన మాట్లాడే కాంగ్రెస్ నాయకులపై క్రిమినల్ కేసులో పెట్టి ఇబ్బందులు పెట్టే ప్రయత్నం చేస్తున్న బిజెపికి భవిష్యత్తులో తగిన గుణపాఠం చెబుతామని తెలిపారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగాలను పీకే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. అదే విధంగా వెంటనే యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయ భాను చిభ్ ని విడుదల చేయాలని లేదంటే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చుంచుల మహేష్ అసెంబ్లీ అధ్యక్షులు నమునూరి రజినీకాంత్ మండల అధ్యక్షులు




అల్లకొండ కుమార్ చిట్యాల మండల యూత్ నాయి నాయకులు దూడపాక సురేష్ వెలగొండ చిరంజీవి తిరుమలాపూర్ యూత్ అధ్యక్షులు కంచర్ల రాంబాబు జూకల్ యూత్ అధ్యక్షులు యూత్ అధ్యక్షుడు కంచు శ్రీకాంత్ చల్లగరిగ యూత్ అధ్యక్షుడు కట్ల మహేష్ నవాబుపేట యూత్ అధ్యక్షులు తీగల నాగరాజు చిట్యాల టౌన్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్ మూష్కె నాగరాజు నరేష్ తదితరులు పాల్గొన్నారు

# పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం.



**జహీరాబాద్, నేటిధాత్రి:** రిటైర్డ్ ఇరిగేషన్ ఇంజనీర్ ఎ.జాన్ వెస్లీ గమరణించిన విషయం తెలిసి
ఈ రోజు ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం వారి ఇంటికి పార్థివ దేహానికి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను వరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియ జేయడం జరిగింది,
ఈ కార్యక్రమంలో యన్. గోపాల్,తదితరులు ఉన్నారు

# సర్పంచ్ లు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, నేటిధాత్రి:** గ్రామస్థాయిలో ప్రజల సంక్షేమం కోసం సర్పంచ్ లు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్ల లో గల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో సర్పంచ్ లకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు,డివిజనల్ పంచాయతీ అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో సర్పంచుల విధులు, అధికారాలపై సర్పంచులకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ గ్రామీణాభివృద్ధి శిక్షణా సంస్థ వారు రూపొందించిన కరదీపికలోని అన్ని అంశాలపై సుశిక్షితులైన మాస్టర్ ట్రైనర్లతో శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో త్రాగునీరు,పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని,ప్రతి ఇంటికి త్రాగునీరు అందాలని, ప్రతిరోజు ఇంటింటి నుండి తడి,పొడి చెత్తలను వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డులకు తరలించాలని తెలిపారు. ఉపయోగకరమైన చెత్తను వేరు చేసి సెగ్రిగేషన్ షెడ్ల ద్వారా సేంద్రియ ఎరువుల తయారీకి వినియోగించాలని తెలిపారు. గ్రామాలలో వ్యర్థ పదార్థాలు,ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ సక్రమంగా చేపట్టాలని తెలిపారు. గ్రామాలకు మంజూరైన నిధులను నిబంధనల ప్రకారం ప్రజా ప్రయోజనాలకు వినియోగించాలని తెలిపారు. గ్రామాలలో ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలని,తద్వారా ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. గ్రామపంచాయతీ కార్యాలయ భవన నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని,ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు అందిస్తున్న ఉచిత ఇసుకను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గ్రామాలలో అభివృద్ధి పనుల అమలులో ఉపాధి హామీ పథకాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. గ్రామస్థాయిలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా ఉన్నట్లయితే విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలో పూర్తి సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని,జిల్లాలో విద్యార్థుల హాజరు శాతం పెరిగిందని,వేసవిలో నిర్వహించే సమ్మర్ క్యాంప్ లకు సైతం విద్యార్థులు పూర్తిస్థాయిలో హాజరవుతున్నారని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని,అంగన్వాడి కేంద్రం పరిధిలోని పిల్లలు హాజరయ్యేలా పర్యవేక్షించాలని తెలిపారు. గ్రామాలలో ఇంటి పనులు ఎలాంటి బకాయి లేకుండా పూర్తిగా వసూలు చేయాలని,గ్రామాలకు మంజూరయ్యే నిధులను నిబంధనలకు లోబడి ప్రజా ప్రయోజనాలకు వినియోగించాలని తెలిపారు. వీధి కుక్కల అంశంలో సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. సర్పంచ్ లు శిక్షణలో



నేర్చుకున్న అంశాలను ప్రజా శ్రేయస్సు దృష్ట్యా వినియోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ హక్కుల దండోర (ఎంహెచ్డి) ఆరవ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ..



**జమ్మికుంట,నేటిదాత్రి:** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణం ఆబాది జమ్మికుంటలో మాదిగ హక్కుల దండోరా ఆరవ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎంహెచ్డి నాయకులు హుజరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి దొడ్డే రాజేంద్రప్రసాద్, ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసి, మాదిగల ఉద్యమ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాదిగ సామాజిక హక్కుల సాధన కోసం ,దండోరా ఉద్యమం నిరంతరం పోరాటవతంలో ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. ఇప్పటికే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన విషయంలో స్పష్టమైన పోరాటం చేసి వాటిని సాధించుకోవడం జరిగిందని మాదిగల హక్కులకు ఎక్కడ నష్టం జరిగిన వివిధ రకాల పద్ధతులలో మాదిగ హక్కుల దండోరా తన గళాన్ని గట్టిగా వినిపిస్తూ వస్తుందన్నారు. మాదిగల సంక్షేమం సామాజిక న్యాయం సమాన అవకాశాలు సాధన వంటి అంశాలపై ఉద్యమం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. రాజ్యాంగ బద్ద హక్కుల పరిరక్షణలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. మాదిగ హక్కుల దండోరా 6వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత ఉత్సాహభరితంగా, ఉద్యమ స్ఫూర్తితో జరిగాయి. ఈ సందర్భంగా నాయకులు ఉద్యమ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు మాదిగ హక్కుల దండోరా ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మరింత విస్తృతంగా నిర్వహిస్తూ హక్కుల సాధన దిశగా పోరాటాన్ని బలోపేతం చేస్తామని నియోజకవర్గ ఇన్చార్జ్ దొడ్డే రాజేంద్రప్రసాద్ తెలిపారు . ఈ కార్యక్రమంలో హుజరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి దొడ్డే రాజేంద్రప్రసాద్, జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు దొడ్డే శ్రీకాంత్, దొడ్డే రాజు, దొడ్డే దిలీప్, దొడ్డే అరుణ్ కుమార్, శనిగరపు అజయ్ కుమార్, అభిరామ్, వీరెల్లి శ్రీమాన్ ,నరేష్, వీరల్లి సమ్మయ్య, కోలా రాజు, తదితరులు పాల్గొన్నారు..

# బాధ్యతాయుత పౌరులను అందించడమే గీతాంజలి లక్ష్యం

## గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వ్యవస్థాపకులు, చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు.

## ఘనంగా గీతాంజలి డిజి స్కూల్ వార్షికోత్సవ వేడుక



**నర్సంపేట,నేటిధాత్రి:** భవిష్యత్ సమాజానికి బాధ్యతాయుతమైన పౌరులను అందించడమే గీతాంజలి విద్యా సంస్థల లక్ష్యమని గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వ్యవస్థాపకులు, చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు తెలిపారు. గీతాంజలి డిజి స్కూల్ వార్షికోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. భవిష్యత్ కలలకు రెక్కలు తొడిగిన వేడుక నర్సంపేటలోని గీతాంజలి డిజి స్కూల్ ప్రాంగణం విద్యార్థుల



కలలు, సృజనాత్మకత, విజ్ఞాన వెలుగులతో ఉత్సవ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ నేపథ్యంలో విద్య--సంస్కృతి--సాంకేతికతల అద్భుత సమ్మేళనంగా నిలిచి అందరి మనసులను హత్తుకున్నాయి. విద్యార్థులు ప్రదర్శించిన రంగుల నృత్యాలు, భావోద్వేగాలతో నిండిన నాటికలు, మధుర గీతాలు ప్రేక్షకుల హృదయాలను దోచుకున్నాయి. ప్రతి ప్రదర్శన వెనుక దాగి ఉన్న కష్టసాధన, ఉపాధ్యాయుల మార్గదర్శనం స్పష్టంగా కనిపించింది. శ్రీ గురుకుల విద్యాలయ వ్యవస్థాపకులు ఏం. సమ్మి రెడ్డి విలువల ఆధారిత విద్య ప్రాముఖ్యతను తన సందేశంలో స్పష్టంగా వివరించారు. గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వ్యవస్థాపకులు, చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థుల కలలకు దిశ చూపడమే తమ విద్యా ప్రయాణం ఉద్దేశమన్నారు. భవిష్యత్ సమాజానికి బాధ్యతాయుత పౌరులను అందించడమే గీతాంజలి లక్ష్యమని పేర్కొన్నారు. డిజి స్కూల్ ప్రిన్సిపల్ కొత్తపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థిలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడమే పాఠశాల లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రతినిధులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజా నాయకుడు అమరజీవి జోగా నర్సయ్య స్మారక స్థూపం కు సహకరించండి




**గుండాల, నేటిధాత్రి:** సిపిఎం మండల కార్యదర్శి ఆదివాసి ముద్దుబిడ్డ అమరజీవి కామ్రేడ్ జోగ నరసయ్య స్మారక స్థూప నిర్మాణానికి ఆర్థికంగా సహకరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు, శుక్రవారం నాడు మండల కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరోనా మహమ్మారి వల్ల ఊహించని రీతిలో జోగ నర్సయ్య మృతి చెందాడని అన్నారు,మారుమూల గుండాల మండలం తూరుబాక గ్రామంలో జన్మించిన జోగ నర్సయ్య విద్యార్థి దశనుండే విప్లవ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొన్నాడని తెలిపారు,విద్యార్థి ఉద్యమంలో హాస్టల్ సమస్యలపై సైకిల్ యాత్ర నిర్వహించి విద్యార్థులను చైతన్య పరిచిన ఉద్యమ నేత అన్నారు, గుండాల మండలంలో జూనియర్ కళాశాల,ఎస్ ఎం హెచ్ హాస్టల్ కోసం పోరాడి సాధించాడన్నారు,జీవో నెంబర్ 3, స్పెషల్ డీఎస్సీ కోసం పోరాటాలు ఉధృతంగా నిర్వహించారన్నారు,2007 సంవత్సరంలో సిపిఎం పార్టీ సభ్యత్వం తీసుకుని మండలం లో పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యం ఆపాలని,ఓపెన్ కాస్టులకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించారని అన్నారు,జోగ నర్సయ్య అనతి కాలంలోనే జోగ నర్సన్న గా ప్రజల్లో గుర్తింపు పొందారని తెలిపారు, కబడ్డీ క్రీడాకారుడిగా జిల్లా స్థాయిలో గుర్తింపు పొందాడన్నారు,మండల కేంద్రంలో కొమరం భీం విగ్రహం ఏర్పాటు చేయడం కోసం కృషి చేశారన్నారు, ఆయన ఆశయాలు నెరవేర్చడం కోసం గుండాల మండలంలో ప్రజా పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఆయన స్మారక స్థూపం నిర్మాణానికి మండల ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు తోలెం గోపి,దుగ్గి రామ్మూర్తి,పడుగోనిగూడెం ఉప సర్పంచ్ జోగ రాజేష్, కల్తీ శేఖర్,గడ్డం క్రిష్ణ,జోగ సారమ్మ,ఎరెం రామకృష్ణ,దుగ్గి అనిల్,దుగ్గి సత్యం,ఊకే వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ శంకుస్థాపన లో పాల్గొనడం నా అదృష్టం

## పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డా!! భుక్య మురళి నాయక్



**కేసముద్రం, నేటిధాత్రి:** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో ఉప్పరపల్లి రోడ్లో రూ.50 లక్షల నిధులతో నూతనంగా నిర్మించే శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భుక్య మురళి నాయక్ తో కలిసి పాల్గొన్న కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు ఈ కార్యక్రమంలో కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత, వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమ,జిల్లా ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి,పిసిసి మెంబర్ దస్రు నాయక్,మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న,మాజీ ఎంపీపీ కదిరే సురేందర్,జిల్లా నాయకులు నీలం దుర్గేష్ ముదిరాజ్, మాజీ ఉప్పసర్పంచ్ బానోత్ వెంకన్న,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఓలం రమేష్, ఎండి అయూబ్ ఖాన్,చింతకుంట్ల యాదగిరి, కౌన్సిలర్లు బానోత్ బాధ్య-విజయ,ధారావత్ కిషోర్, జాటోత్ సుజాత-హరీష్ నాయక్,నాయకురాలు బండి సుజాత,నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్,అల్లం గణేష్ యాదవ్,బొగూజు నాగేశ్వర చారి,వేణుగోపాల చారి,శ్రీరామోజు జగదీశ్వర్,తగ్గేలేపెల్లి భాస్కర్,వెంకట్ చారి, బదవత్ సుమన్,బాలు నాయక్,నరేష్,శ్రీను,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు,యువజన కాంగ్రెస్ నాయకులు,విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన మొదటి వార్డు సభ్యుల శిక్షణ తరగతులు



**జైపూర్, నేటిధాత్రి:** మండల కేంద్రంలో గ్రామ పంచాయతీల వార్డు సభ్యులకు ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులకు 94 మంది వార్డు సభ్యులు హాజరు అవ్వగా నలుగురు టిఓటి లు ఐదు రోజులపాటు వార్డు సభ్యులకు సర్పంచ్,వార్డు సభ్యుల విధులు నూతన పంచాయతీ రాజ్ చట్టం, గ్రామ పంచాయతీ ఆదాయ వ్యాయాలు,నిర్వహించే రికార్డులు,రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల పథకాలు తదితర అంశాలపై శిక్షణ అందించారు. 5 రోజుల పాటు వార్డు సభ్యులకు ఏర్పాటు చేసిన శిక్షణ అనంతరం వారికి నేర్చుకున్న అంశాలపై పరీక్ష నిర్వహించి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ శిక్షణ తరగతులకు హాజరైన వార్డు సభ్యులు మాట్లాడుతూ.. ఐదు రోజుల శిక్షణ తరగతులు తమకు ఎంతగానో ఉపయోగపడ్డాయని, తెలియని చాలా కొత్త విషయాలు నేర్చుకున్నామని, పంచాయతీరాజ్ చట్టంపై, ఇతర అంశాలపై పూర్తి అవగాహన కల్పించి మండల కేంద్రంలోని రైతు వేదిక లో 5 రోజులు శిక్షణ అందించి శుభ్రమైన నీరు,ఆహారం అందించినందుకు తమ అనుభవాలను పంచుకుంటూ అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా ఎంపీడీవో సత్యనారాయణ గౌడ్,ఎంపీఓ శ్రీపతి బాబురావు శిక్షణ తరగతులలో నేర్చుకున్న అంశాలను గ్రామపంచాయతీలలో అమల్లోకి వచ్చేటట్లు చేసి గ్రామపంచాయతీలను ప్రగతి పతంలో నడిపించాలని సూచించారు. అనంతరం వార్డు సభ్యులకు సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ గౌడ్, ఎంపీఓ శ్రీపతి బాపూరావు,టిఓటి లు పి. సురేందర్,ఎన్.దేవేందర్,ఎం. సురేష్,ఈ.రమేష్,ఇందారం సర్పంచ్ ఫయాజ్, పంచాయతీ కార్యదర్శులు సుమన్,సురేష్,ఉదయ్, సత్యనారాయణ,సురేందర్, సాయి రజిత,తిరుమల, రమాదేవి,పావని వివిధ గ్రామాల వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లప్పుడూ మీవెంటే ఉంటా



▶▶భాధిత కుటుంబానికి బియ్యం వితరణ చేసిన పాలకుర్తి తిరుపతి

**పరకాల,నేటిధాత్రి:** మున్సిపల్ పరిధిలోని స్థానిక 20 వ వార్డులో దూదాని జీత్ కౌర్ ఇటీవల అకాల మరణం చెందడం జరిగింది. శనివారం రోజున వారి కుటుంబాన్ని పరామర్శించి తన వంతుగా 25కిలోల బియ్యం వితరణ చేసిన 20వ వార్డు కంటెస్టెడ్ కౌన్సిలర్ బిజెపి పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శి పాలకుర్తి తిరుపతి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలుపోటములు సహజమని ఓడిపోయిన ఎల్లప్పుడూ మీ కష్టాలలో తోడుంటానని ఏ ఆపదవచ్చిన మీ ముందుంటనని మనోధైర్యం అందించి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రముఖులు కూతురు రవి,ఇల్లందుల అశోక్,గాజుల శంకర్,సోదా ప్రమోద్, సిరబోయిన కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి మున్సిపల్ చైర్మన్ వార్డు లోచెత్త



**వనపర్తి, నేటిధాత్రి:** వనపర్తి పట్టణ ము శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రక్కన ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ క్యాబినెట్ హోదా డాక్టర్ జి చిన్నారెడ్డి ఇంటి ఏరియా మున్సిపల్ చైర్మన్ 33 వ వార్డు లో చెత్త పేరుకుపోయింది రోడ్డుపై నడిచే ప్రజలు చెత్త ఉండడం వల్ల విసుక్కుంటున్నారు మున్సిపాలిటీలో కొత్తగా ట్రాక్టర్లను ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేశారు మున్సిపల్ చైర్మన్ వార్డులో చెత్త కాలువలు తీయకపోవడం వల్లా మున్సిపల్ అధికారులపై జిల్లా కలెక్టర్ కు ప్రజావాణి లో ఫిర్యాదు చేస్తామని ప్రజలు చెప్పారు వెంటనే మున్సిపల్ కమిషనర్ 33 వ వార్డు ను తనిఖీ చేయాలని ప్రజలు కోరారు సీనియర్ న్యాయవాది అయిత కృష మోహన్ ఇంటి ఎదురుగా మురికి కాలువ జామ్ కావడం వల్ల మురికి నీరు ముందరికి పోవడం లేదని ప్రజలు తెలిపారు మున్సిపల్ కమిషనర్ 33 వ వార్డును సందర్శిస్తే వార్డులో ప్రజా సమస్యలు తెలుస్తాయని తెలిపారు వనపర్తి మున్సిపల్ చైర్మన్ వార్డులో ఈ పరిస్థితి ఉంటే వనపర్తి లో మిగతా వార్డుల పరిస్థితి ఏంటని ప్రజలు అంటున్నారు . వేలకు వేలు ఇంటి పన్నులు మున్సిపాలిటీకి చెల్లిస్తున్నామని ప్రజలు తెలిపారు అదేవిధంగా మున్సిపాలిటీ కి చెందిన చెత్త టాక్టర్ రోజు రావడం లేదని ప్రజలు తెలిపారు 33 వ వార్డు లో వార్డు కుచెందిన మున్సిపల్ సిబ్బంది ఇంచార్జి సెల్ నెంబర్ తెలపాలని కోరారు తాటిపాముల కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ దివంగత బాల స్వామి ఇంటి ఏరియా బాబురావ్ బిల్డింగ్ దగ్గర చెత్త చెదారం ఉన్నద్దని ప్రజలు ఆవేదన వ్యక్తంచేశారు

# మేడ్చల్ జిల్లా కలెక్టర్ ను కలసిన మునిసిపల్ చైర్ పర్సన్



**మేడ్చల్, నేటిధాత్రి:** అలియాబాద్ మునిసిపల్ చైర్ పర్సన్ గా నూతనంగా ఎన్నికైన కంటం శిరీష కృష్ణారెడ్డి శనివారం డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్, మేడ్చల్ –మల్కాజిగిరి కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, ఐఏఎస్ ను కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. మునిసిపల్ అభివృద్ధి కి అన్నివిధాలా కృషి చేయాలని కోరారు.

# జాతీయ పక్షి నెమలిని కాపాడిన రైతు



**వీణవంక, నేటిధాత్రి:** వీణవంక మండల పరిధిలోని హిమ్మత్ నగర్, పోతిరెడ్డిపల్లి గ్రామ శివారులో గల బొంగోని శంకర్ నారాయణ అనే రైతు వ్యవసాయ భూమి వద్ద జాతీయ పక్షి నెమలి రావడంతో హిమ్మత్ నగర్ గ్రామ ఉపసర్పంచ్ మ్యాక శ్రీనివాస్ కు సమాచారం ఇచ్చిన వెంటనే ఫారెస్ట్ అధికారికి అతెలపడంతో స్పందించిన ఫారెస్ట్ అధికారి బుర్రలత హిమ్మత్ నగర్ కు చేరుకొని జాతీయ పక్షిని తీసుక వెళ్లడం జరిగిందని తెలిపారు ఈ యొక్క సమాచారం అందించిన రైతును ఫారెస్ట్ అధికారులు ప్రజలు అభినందించారు అనంతరం ఫారెస్ట్ అధికారి మాట్లాడుతూ,దేశంలో జంతువుల అంతరించిపోతున్న కాలంలో ఇలాంటి పక్షులను కాపాడడం చాలా సంతోషకరమని రాబోయే వేసవికాలంలో ప్రతి ఒక్కరు విధిగా పక్షుల కొరకు తగిన ఏర్పాటు చేయాలని వారు కోరారు

# ఘనంగా సేవాలాల్ సేన జయంతి వేడుకలు



▶▶ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**భూపాలపల్లి, నేటిధాత్రి:** శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని భారత్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన శ్రీ శ్రీ సద్గురు సేవాలాల్ మహరాజ్ 287 జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూసద్గురు సేవాలాల్ మహారాజ్ బంజారా సమాజానికి ఆధ్యాత్మిక దారిదీపమని,ఆయన బోధనలు సమాజంలో నైతిక విలువలు, ఐక్యత, సేవాభావం పెంపొందించడానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. సమానత్వం, సోదరభావం, క్రమశిక్షణ వంటి విలువలను ఆయన జీవితాంతం ఆచరించి చూపారని తెలిపారు. యువత ఆయన ఆదర్శాలను అనుసరించి విద్య, ఉపాధి రంగాలలో ముందుకు సాగాలని, సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజన బంజారా సమాజ అభ్యున్నతికి కట్టుబడి ఉందని, సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు సంతోష్ నాయక్ గౌరవాధ్యక్షులు ఇస్లావత్ దేవన్ భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర



కొమురయ్య వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి జిల్లా అడిషనల్ ఎస్పీ నరేష్ ఆర్డీఓ హరికృష్ణ ప్రజా ప్రతినిధులు, నాయకులు, పెద్ద సంఖ్యలో బంజారా సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

# గోవిందాపూర్ లో ఘనంగా ఇఫ్తార్ విందు

▶▶పవిత్ర రంజాన్ మాసం ఉపవాస దీక్షలు

▶▶గ్రామ సర్పంచ్ దాసి స్వాతి – శ్రావణ్ కుమార్



**శాయంపేట, నేటిధాత్రి:** శాయంపేట మండలంలోని గోవిందాపూర్ గ్రామంలో రంజాన్ మాసం పురస్కరిం చుకొని గోవిందాపూర్ కౌసర్ మసీదులో పెద్ద ఎత్తున ఇఫ్తార్ విందును గ్రామ సర్పంచ్ దాసి స్వాతి శ్రావణ్ కుమార్ ఏర్పా టు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ముస్లింల



కఠోరమైన రంజాన్ ఉపవాస దీక్ష భక్తిశ్రద్ధలతో పాటించే ముస్లిం సోదర సోదరీమ ణులందరికీ ఇఫ్తార్ విందు ఇచ్చే అవకాశం వచ్చినందుకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. హిందూ, ముస్లిం సోదరులు కులమతాలకు అతీతంగా ఐక్యమత్యంతో ఉండాలని కోరారు. ముస్లిం జిల్లా ప్రెసిడెంట్ షరీఫ్ ఉమ్రి మాట్లాడుతూ సర్వ మాన వాళి దేవుడు ఒక్కడే మన మంతా ఆదం అవ సంతానం మనమంతా సోదరభావంతో కలిసి మెలిసి ఉండాలని ప్రస్తావించారు. ఈ కార్య క్రమంలో ముస్లిం సోదరులు నయాబ్ సదర్ ఎండి ఉస్మాన్, మండల అమీర్ నసిరోద్దీన్, గోవిందపూర్ సదర్ షరీఫ్, సెకండ్ ప్రెసిడెంట్ ఎండి ఇస్మాయిల్, రఫీ, గ్రామ ఉపసర్పంచ్ కలువాల నరేందర్, వార్డు సభ్యులు, మండల ఉపాధ్యక్షులు సావులకిష్టయ్య , గ్రామశాఖ అధ్యక్షులు నర్ర రాజు, ప్రధాన కార్యదర్శి ఉదరి మహేష్, మరియు పెద్ద సంఖ్యలో హిందూ, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రతకై సాగిన 'అరైవ్ అలైవ్ 2026' రోడ్డు భద్రతా వారోత్సవాలు



**జహీరాబాద్, నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయం ప్రకటన ప్రకారం, ప్రజల భద్రతను కాపాడడం మరియు సురక్షిత ప్రయాణాన్ని ప్రోత్సహించడం ప్రధాన లక్ష్యంగా "అరైవ్ అలైవ్ – 2026" రోడ్డు భద్రతా వారోత్సవాలు జహీరాబాద్ పట్టణంలో ఘనంగా ప్రారంభించబడ్డాయి. ఈ సందర్భంగా ఆదర్శనగర్ కాలనీ, పస్తాపూర్ చౌరస్తాలలో ట్రాఫిక్ సిగ్నల్స్ ను జిల్లా పోలీసు అధికారి పరితోష్ పంకజ్ ప్రారంభించారు. అదనంగా, ఎస్.వి. ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన మెగా కంటి పరీక్షా శిబిరాన్ని కూడా ప్రారంభించారు.

ఈ శిబిరంలో ఆర్టీసీ బస్సులు, స్కూల్ బస్సులు, లారీలు, ఆటోలు నడిపే డ్రైవర్లకు కంటి చూపు తనిఖీ చేసి, లోపాలు ఉన్నవారికి ఉచితంగా కళ్లద్దాలు అందజేయ బడుతున్నాయి.

కచ్చితమైన కంటి చూపు ఉన్నవారే సురక్షితంగా వాహనాలు నడపగలరు. జిల్లా పోలీసు అధికారి మాట్లాడుతూ, వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణాలలో ట్రాఫిక్ అధికంగా ఉండటంతో, ఆదర్శనగర్, పస్తాపూర్ చౌరస్తాలలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేశామని తెలిపారు.

ప్రతి రోజు పాఠశాలలు, కాలేజీలు, కార్యాలయాలకు వెళ్లే ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేయడంలో డ్రైవర్ల పాత్ర కీలకమని పేర్కొన్నారు. డ్రైవర్లు వాహనాల కండిషను తరచుగా తనిఖీ చేయాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ట్రాఫిక్ నిబంధనలు



తప్పనిసరిగా పాటించాలని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా మీరు మాత్రమే కాకుండా,మీ కుటుంబ సభ్యులు, ఇతర వాహనదారులు కూడా రక్షణ పొందుతారని సూచించారు. రోడ్డు ప్రమాదంలో కుటుంబ యజమానిని కోల్పోతే ఆ కుటుంబానికి ఎదురయ్యే కష్టాలను గుర్తు చేశారు. కార్యక్రమంలో జహీరాబాద్ డీఎస్పీ, ఇన్స్పెక్టర్లు, మున్సిపల్ చైర్మెన్, వైస్ చైర్మెన్, కమిషనర్, ఆర్.టి.సి డిపో మేనేజర్, మోటర్ వెహికిల్ ఇన్స్పెక్టర్, టౌన్ మరియు రూరల్ ఎస్ఐలు మరియు ఇతర సబ్–డివిజన్ పోలీసు అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలపై భద్రతా అవగాహన పెంపొందించడం, రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గించడం, ట్రాఫిక్ నియమాల పాటింపు ద్వారా సమగ్ర రక్షణను కల్పించడం ప్రధాన లక్ష్యంగా తీసుకున్నారు.

# శ్రీ సరస్వతి శిశు మందిర్ జమ్మికుంటలో నేషనల్ సైన్స్ డే వేడుకలు ఘనంగా జరిగినది.



**జమ్మికుంట, నేటిధాత్రి:** జమ్మికుంటలో శ్రీ సరస్వతీ శిశు మందిర్ లో నేషనల్ సైన్స్ డే సందర్భంగా విద్యార్థులు వివిధ రకాలైన ఎగ్జిబిట్స్ ప్రదర్శించారు,ఎక్స్పరిమెంట్స్ చేయడం జరిగింది. అలాగే విద్యార్థులు సైన్స్ యొక్క ఉపయోగాలు మరియు సివి రామన్ గురించి ఉపన్యాసాలు ఇచ్చారు. విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలనే సంకల్పంతో సరస్వతీ శిశు మందిరాలు నిర్వహించబడుతున్నాయి. ఈ సరస్వతీ శిశు మందిర్ లో చదువుతోపాటు సంస్కారాలు అందించడం జరుగుతుంది. చిన్ననాటి నుండే విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించి తద్వారా దేశ భవిష్యత్తుకు ఉపయోగపడే మంచి సైంటిస్టులుగా ఎదగాలనే సంకల్పంతో ఇలాంటి విజ్ఞాన ప్రదర్శనలు పాఠశాలలో



నిర్వహించరు.

ఈ కార్యక్రమంలో తేళ్ల రాజమౌళి ఆకుల రాజేందర్ దాసరి రవీందర్, పాఠశాల ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్ ఆచార్యులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# అజ్ఞానాన్ని అంతం చేసి విజ్ఞానాన్ని వికసింప చేయాలి

## సైంటిఫిక్ స్టడీ ఫోరం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల సుమన్



**పరకాల,నేటిధాత్రి:** విద్యార్థి దశ నుండే ప్రశ్నించడం నేర్పిస్తూ,తరగతి గదిలో నేర్చుకున్న సైన్స్ పాఠాలనీ నిజ జీవితంలో ఉపయోగించుకోవాలని ప్రతీ ఒక్కరూ శాస్రియ దృక్పధం కలిగి ఉండాలని సైంటిఫిక్ స్టడీ ఫోరం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల సుమన్ అన్నారు. ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సుమన్ ఒక ప్రకటన విడుదల చేస్తూ శాస్ర శాంకేతిక రంగంలలో ఎంతో అభివృద్ధి చెందిన నేటికీ ఇంకా అనేక అమాయక ప్రజలు మూఢనమ్మకాల పేరు తో మాన,ధన ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని మూఢనమ్మకాల నిర్మూలనకు ప్రభుత్వం ప్రత్యేక చట్టం ఏర్పాటు చేయాలన్నారు. గుండు పిన్ను నుండి మొదలు కోని గుండె ఆపరేషన్ ల వరకు,సమాజ అభివృద్ధి కి శ్రేయస్సు కి శాస్రవేత్త త్యాగాలే మూలమన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 51హెచ్ ప్రకారం ప్రతీ ఒక్కరిలో శాస్రియ దృక్పధం కల్పించడం ప్రతీ ఒక్కరి భాద్యత అన్నారు.

# ప్రజా తీర్పును మంత్రి వివేక్, ఎంపీ వంశీకృష్ణ గౌరవించట్లేదు



మంత్రి అండదండలతో, ధన దాహంతో కాంగ్రెస్ నాయకుల దాడులు...

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయాలని చూస్తే చూస్తూ ఊర్కోం....

సిద్ధాంతాలకు కట్టుబడిన పార్టీ సిపిఐ పార్టీ...

సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్

**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** ప్రజా తీర్పును రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ లు గౌరవించడం లేదని, తమ రాజకీయ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి అడ్డదిడ్డంగా అసత్యాలు ప్రచారం చేస్తున్నారని సిపిఐ పార్టీ మంచిర్యాల జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రామకృష్ణాపూర్ పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రామడుగు లక్ష్మణ్ మాట్లాడారు. క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పీఠంపై కాంగ్రెస్ పార్టీ కుట్రలు, కుతంత్రాలు చేస్తుందని కాంగ్రెస్ కుట్ర రాజకీయాలను త్వరలోనే బట్టబయలు చేస్తామని హెచ్చరించారు. సిపిఐ , బిఆర్ఎస్ పార్టీల మధ్య చిచ్చుపెట్టి అడ్డదారిలో మునిసిపాలిటీ చైర్పర్సన్ సీటు కైవసం చేసుకోవాలని మంత్రి వివేక్, కాంగ్రెస్ నాయకులు చూస్తున్నారని దుయ్యబడ్డారు. డబ్బు అహంకారంతో ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతూ అబద్దపు ప్రచారాలతో పబ్బం గడుపుకోవాలని చూడడం సిగ్గుచేటని విమర్శించారు. మున్సిపాలిటీ ఎన్నికలకు ముందే సిపిఐ, బిఆర్ఎస్ పార్టీ కలిసి పోటీ చేశాయని, ఇరు పార్టీలు కలిసి చైర్ పర్సన్ అభ్యర్థులుగా డాక్టర్ సంధ్యారాణి పేరును అధికారికంగా ప్రకటించామని ప్రజలు ఆశీర్వదిస్తే 14 సీట్లు గెలుచుకున్నామని తెలిపారు. సిపిఐ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉ ంటుందని స్పష్టం చేశారు. పదవుల కోసం సిద్ధాంతాలను అమ్ముకునే సంస్కృతి తమ వద్దలేదని అధికార దుర్వినియోగానికి తలొగ్గే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. అభివృద్ధి పనులను పక్కనపెట్టి కేవలం అధికార బలంతో



కౌన్సిల్ ఎన్నికలను అడ్డుకోవాలని చూడడం ప్రజాస్వామ్యాన్ని అవమానించే చర్య అని ధ్వజమెత్తారు. క్యాతనపల్లి లో సిపిఐ, బిఆర్ఎస్ మధ్య ఎలాంటి విభేదాలు లేవని, అభ్యర్థుల ఎంపిక కూడా పరస్పర అవగాహనతోనే జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ, మంత్రి వివేక్ చేస్తున్న కుట్రలను, విష ప్రచారాలను ప్రజలు నమ్మకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు. బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్ పై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపడం కూడా మున్సిపాలిటీ పీఠం కోసం పెట్టినవే అని అన్నారు. ఎన్నికను వాయిదా వేయడం కుట్ర కాకపోతే మునిసిపాలిటీ కార్యాలయంలోని సీసీటీవీ విజువల్స్ బాహ్య ప్రపంచానికి వెల్లడించి తమ నిజాయితీని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మిట్టపల్లి పౌలు , దుర్గ రాజ్, వనం సత్యనారాయణ, వెంకటస్వామి, సాంబయ్య, మొండి, గోపి, మణెమ్మ, నిర్మల, రవీందర్ ,రాజేష్, గురవయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి గారిని కలిసిన వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వలస సుధీర్



**వరంగల్, నేటిధాత్రి:** అడ్వొకేట్ ప్రొటెక్షన్ ఆక్ట్ బిల్లును అసెంబ్లీ సమావేశాల్లో పెట్టాలని కోరుతూ శుక్రవారం రోజున న్యాయవాదులు చేపట్టిన కార్యక్రమం సందర్భంగా సెక్రటేరియట్ లో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలుస సుధీర్ కలిసారు. ఈ సందర్భంగా న్యాయవాదుల రక్షణ చట్టం ఏర్పాటు చెయ్యాలని వలస సుధీర్ ముఖ్యమంత్రి గారిని కోరారు. ఇట్టి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తప్పనిసరిగా త్వరలో జరుగబోయే అసెంబ్లీ సమావేశాల్లో అడ్వొకేట్ ప్రొటెక్షన్ బిల్లు పెడుతామని హామీ ఇవ్వడం జరిగిందని సుధీర్ తెలిపారు. ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి గారికి వరంగల్ జిల్లా న్యాయవాద సంఘం తరుపున ధన్యవాదాలు తెలిపారు

# చెంపదెబ్బ...గోడదెబ్బ !



డెస్క్, నేటిధాత్రి:
దేశంలో రెండు అసాధారణమైన కేసులు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. న్యాయవ్యవస్థ గట్టిగా నిలబడేలా తీసుకున్న చర్యలు ఇప్పుడు రాజకీయ నాయకుల కళ్లు తెరిపిస్తాయా లేదా అన్నది చూడాలి.
ముందుగా ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టు లిక్కర్ స్కామ్‌పై ఇచ్చిన తీర్పు ఒకటయితే..ఎన్‌సిఇఆర్‌టి పుస్తకాల్లో న్యాయవ్యవస్థపై అచ్చేసిన పాఠ్యాంశం మరొకటి. ఈ రెండు కేసుల్లో న్యాయమూర్తులు ఇచ్చిన తీర్పులు లేదా ఆదేశాలు నేరుగా కేంద్రాన్ని ప్రశ్నించాయి. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని నిలదీసాయి. ఇంతకన్నా ఘోరం మరోటి ఉండదు. ఎందుకంటే తమ చేతుల్లో ఉన్న అధికారాన్ని గుప్పిట పెట్టుకుని దర్యాప్తు సంస్థల ద్వారా లిక్కర్ కేసును అల్లిన తీరు చూస్తే ఇడి, సిబిఐల పరువు పోయింది. సిబిఐ అధికారిపై విచారణ చేయాలని ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టు జడ్జి చేసిన వ్యాఖ్యలు చూస్తే కేంద్రం సిగ్గుతో తలదించుకోవాలి. ఇక్కడ సిబిఐ ఇంత నిర్లక్ష్యంగా ఓ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేసినందుకు బాధపడాలి. అంటే దాని ప్రతిష్టను అదే దిగజార్చుకుంది. కనీస సమాచారం, దానికి తగ్గ అవసరమైన సాక్ష్యాలు లేకుండా ఓ కేసును గాలిలో మేడలు కట్టినట్లుగా అల్లడం వెనక ఎంతటి నిర్లక్ష్యం ఉందో తెలియచేసింది. రాజ్యాంగ పదవిలో ఉన్న సిఎం కేజ్రీవాల్‌ను జైలులో పెట్టారు. ఉపముఖ్యమంత్రి సిసోడియాను జైలులో పెట్టారు. అంటే ఎంతటి దుర్మార్గానికి సిబిఐ, ఇడిలు ఒడిగట్టాయన్నది తేలిపోయింది. ఇదే విషయాన్ని జడ్జి ప్రశ్నించారు. నిజంగానే లిక్కర్ పాలసీ కేసు అన్నది ఓ అభూత కల్పన కేసు. అందులో ముడుపులు ముట్టాయనడానికి ఆధారాలు లేవు. ఈ కేసుతో సిబిఐ తన తీరును మార్చుకోవాలి. పక్కా సమాచారంతో కేసులను చేపట్టాలి. తద్వారా పోయిన ప్రతిష్టను ఇనుమడించేలా చేసుకోవాలి. ఇది సిబిఐ పరువే కాదు, దేశానికి సంబంధించి ప్రతిష్ట కూడా ఇందులో దాగి ఉంది. సిబిఐ సరిగా పనిచేస్తేనే, ప్రజలకు నమ్మిక ఉంటుంది. ఈ కేసులో ఆధారాలు ఉంటేనే హైకోర్టుకు వెళ్లడం మంచిది. అక్కడా భంగపడేకన్నా ఆధారాలు, సాక్ష్యాలను సేకరించాలి. ప్రాథమికి సమాచారం ఉంటేనే ముందుకు నడవాలి. రాజకీయ కక్షసాధింపులకు పాల్పడే కేసుల నుంచి సిబిఐ, ఇడిలలను దూరంగా ఉంచడం మంచిది. నిజానికి కెసిఆర్ హయాంలో జరిగిన అవినీతిపై కేసులు లేవు. జగన్ హయాంలో జరిగిన ఆర్థిక అవతవకతలపైనా కేసులు లేవు. ఇలాంటి వారి వల్ల ప్రజాధనం దుర్వినియోగం అయ్యింది. వీటిపై చర్యలు తీసుకుంటే రాష్ట్రాల్లో పాలకుల్లో భయం ఉంటుంది. ఇకపోతే మరో కేసులో సుప్రీం చీఫ్ జస్టిస్ చేసిన వ్యాఖ్యలు కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపాయి. జాతీయ, విద్యా పరిశోధన, శిక్షణ మండలి ఎన్‌సిఇఆర్‌టి ప్రచురించిన ఎనిమిదో తరగతి సాంఘికశాస్త్రంలో 'కరప్షన్ ఇన్ ది జ్యూడిషియరీ' అనే పాఠ్యాంశం తీవ్ర వివాదమైంది. సుప్రీంకోర్టు ఈ అంశాన్ని సూమోటోగా విచారణకు తీసుకోవడమే గాక.. ఆ సందర్భంగా ఆగ్రహంతో స్పందించిన తీరు, సిజెఐ చేసిన వ్యాఖ్యలు దేశాన్ని కుదిపేశాయి. 'న్యాయవ్యవస్థ అధికారాన్ని అణచివేసేలా, గౌరవాన్ని కించపర్చేలా, ఉద్దేశ్య పూర్వకంగా చేసిన కుట్రగా ఇది కనిపిస్తోంది. దీనిని పట్టించుకోకుండా వదిలేస్తే ప్రజలు, యువత మనసుల్లో న్యాయవ్యవస్థ పవిత్రత దెబ్బతినే అవకాశం ఉంది.' అని విచారణ సందర్భంగా సిజెఐ అన్న వ్యాఖ్యలు అక్షర సత్యాలు. జవాబుదారీతనం ఏర్పడేంతవరకు ఈ వ్యవహారాన్ని మేం వదలిబెట్టం. దీని వెనుక ఎవరున్నారో మేం తెలుసుకోవాలనుకుంటున్నామని సిజెఐ అనడం చూస్తుంటే..ఎంతటి నిర్లక్ష్యం ఉందో తేటతెల్లం అయ్యింది. ఈ వ్యవహారంతో కేంద్ర ప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానానికి బేషరతుగా క్షమాపణలు చెప్పవలసి వచ్చింది. ఆ చాప్టర్లను ఇద్దరు వ్యక్తులు రూపొందించారని, వారు యుజిసి లేదా మరే మంత్రిత్వ శాఖతోనూ కలిసి పనిచేయడం లేదని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వివరణ ఇచ్చారు.ఆ పాఠ్యాంశాన్ని ముద్రించిన ఎనిమిదో తరగతి సాంఘిక శాస్త్రం పాఠ్యపుస్తకాన్ని పూర్తిగా నిషేధించాలని, ఇప్పటికే ప్రచురితమైన పుస్తకాలను వెనక్కి తీసుకోవాలని ధర్మాసనం ఆదేశించడం ద్వారా ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని గట్టిగా నిలదీసినట్లు అయ్యింది. అయితే 8వ తరగతి పాఠ్యాంశం వంటిది హఠాత్పరి ణామం కాదు. గత దశాబ్ద కాలంగా ఎన్‌సిఇఆర్‌టి, ఇతర కేంద్ర ప్రభుత్వ పరిధిలోని సంస్థల చర్యలు తరచు వివాదాస్పదంగా మారుతున్న విషయం అందరికీ తెలిసిందే! పాఠ్యాంశాల్లో కొన్ని తొలగింపులు, అర్థరహిత మైన చేర్పులతో మీడియాలో పతాక శీర్షికల్లో వస్తూనే ఉన్నాయి. ఆయా సందర్భాల్లో చరిత్రకారులు, సామాజిక శాస్త్రవేత్తలూ వాటిని ఎత్తిజూపి ప్రజలు, ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నారు. ఇప్పుడు నేరుగా న్యాయ వ్యవస్థనే టార్గెట్ చేయడం, సుప్రీం ధర్మాగ్రహంతో కేంద్రం ఆత్మరక్షణలో పడింది. నేరుగా ప్రధానమంత్రి కార్యాలయమే రంగంలోకి దిగి నష్ట నివారణ చర్యలు చేపట్టవలసి వచ్చింది. ఈ రెండు వ్యవహారాల్లో కేంద్రం నేరుగా దొరికి పోయింది. కేజ్రీవాల్‌ను అణచివేసే కుట్ర జరిగిందన్న ఇక్కడ తెలిసిపోయింది. అన్నా హజారే చేపట్టిన అవినీతి వ్యతిరేక ఉద్యమంలో పుట్టుకుని వచ్చిన కేజ్రీవాల్ ఢిల్లీ ముఖ్యమంత్రి అయ్యారు. పంజాబ్‌లో పాగా వేశారు. దేశంలో అనేక చోట్ల ఉనికి చాటుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో ఆయనను అవినీతి ముద్రతో అణివేసే ప్రయత్నం జరిగిందన్న వాదనలు వచ్చాయి. తెలంగాణలో కెసిఆర్ తనయ కవితను కూడా ఇందులో చేర్చారు. నిజానికి ఈ కేసు బలంగా ఉంటే కోర్టు ఇంత తీవ్రంగా వ్యాఖ్యలు చేసివుండేది కాదు. రాజకీయంగా తీసుకునే నిర్ణయాలకు సిబిఐ, ఇటి లాంటి వ్యవస్థలను దుర్వినయోగం చేయడం తగదు. ఇప్పటికైనా కేంద్రం తగు జాగ్రత్తలు తీసుకుని ప్రజలకు మేలుజరిగే మంచి పనులపై దృష్టి సారించాలి. అక్రమార్కులపై ఉక్కుపాదం మోపాలి. అందుకు సమర్ధవంతులైన అధికారులను నియమించుకోవాలి.

## తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కుమారుడు వివాహానికి రావాలని నల్లబెల్లి గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్‌కు ప్రత్యేక ఆహ్వానం

### మార్చి 5న హైదరాబాద్‌లో జరగనున్న వివాహ వేడుక

వర్ధన్నపేట, నేటిధాత్రి:
తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కుమారుడు సూర్యవిక్రమాదిత్య వివాహం మార్చి 5వ తేదీన హైదరాబాద్‌లో జరగనుంది. ఈ వేడుకకు సంబంధించిన ఆహ్వాన పత్రికను వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలానికి చెందిన నల్లబెల్లి గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ నివాసంలో విద్యుత్ అధికారి రమణరెడ్డి సమావేశమై వారికి ఆహ్వాన వివాహ పత్రికను అందజేశారు.




## తిరుపతి ఎస్వీ జూపార్క్‌కు అరుదైన వన్యప్రాణులు

### పరస్పర మార్పిడితో జంతువుల రాక



తిరుపతి, నేటిధాత్రి:
తిరుపతి ఎస్వీ జూపార్కుకు త్వరలో అరుదైన వన్యప్రాణులు రానున్నాయి. విశాఖ జూపార్కు, హైదరాబాదు జూపార్కు, చెన్నైలోని క్రొకోడైల్ బ్యాంకు ట్రస్టు, గుజరాత్ రాష్ట్రం జాంనగర్‌లోని గ్రీన్స్ జువాజికల్ రెస్క్యూ అండ్ రిహాబిలేషన్ సెంటర్ నుంచి మొత్తం 61 వన్యప్రాణులు తిరుపతికి రానున్నాయి. పరస్పర వన్యప్రాణి మార్పిడి విధానం ద్వారా వీటిని తెప్పించనున్నట్లు ఇక్కడి జూ అధికారులు చెప్పారు. తిరుపతినుంచి గరియల్-2, ఇండినగ్ గౌడ్-2, జపనీస్ కోయల్ -4, మస్కోవి డెక్ -4, గే పిలికాన్ -2, వైటఖ్ ఈబీస్ 2 హైదరాబాద్ లోని నెహ్రూ జులాజికల్ పార్కుకు పంపిస్తారు. అక్కడినుంచి మగ్గర్ క్రోకోడైల్స్ -4, ఇండియన్ మౌస్ డీర్-6, రింగ్ నెక్కుడ్ పీసెంట్ -2, గోడలెన్ పీసెంట్-2, సిల్వర్ పీసెంట్ -1, రెడ్ జంగిల్ ఫోవల్ -2, జంధ్యాకోనూరే 2 ఇక్కడికి రానున్నాయి. మద్రాస్ క్రొకోడైల్ బ్యాంకు ట్రస్టు నుంచి మొసళ్లు-5, ఉప్పునీటి మొసళ్లు 2, ఎల్లో అనకొండ-9 ఎస్వీ జూపార్కుకు రానున్నాయి. విశాఖలోని ఇందిరాగాంధీ జువాజికల్ పార్కు నుంచి ఒక తెల్లపుల్లి ఎస్వీ జూపార్కుకు రానుండగా ఇక్కడున్న తెల్లపులిని వారికి పంపిస్తారు. రెండు అడవికుక్కలు, ఒక తోడేలు, రెండు జింకలు, బూడిదరంగు అడవికోళ్లు రెండు విశాఖ జూకు పంపించనున్నారు. దానికి బదులుగా అక్కడి నుంచి ఒక తోడేలు, రెండు అడవికుక్కలు, రెండు అడవిపిల్లులు, రెండు నీల్‌గై, నాలుగు గ్రీన్ ఇగ్వానాలను తిరుపతి జూపార్కుకు అందజేయనున్నారు. జామ్‌నగర్‌కు తెల్లపులి ఒకటి, ఇండియన్ గౌర్ రెండు, బ్లాక్ బక్-10, సాంబార్-10, బార్కింగ్ డీర్-2, మస్క్‌డక్-2, జాగ్వర్ ఒకటి అందజేస్తారు. దీనికి బదులుగా జీబ్రాలు 4, బ్లాక్ పాంథర్ రెండు, జిరాఫీలు రెండు, జాగ్వార్లు రెండు, రెడ్ నెక్కుడు వాలాబీ నాలుగు తిరుపతి ఎస్వీ జూపార్కుకు అందజేస్తారు.

## గ్రామాలే అభివృద్ధి కేంద్రాలు - సమగ్ర నాయకత్వమే సమాజానికి శాశ్వత శాంతి

**కాజీపేటలో బాలవికాస వాటర్ ప్లాంట్ల వార్షికోత్సవ సదస్సులో మాజీ మంత్రి హరీష్ రావు**



- "గ్రామాభివృద్ధికి బాలవికాస మోడల్ ఆదర్శం"
- "సరైన నాయకత్వం ఎంచుకుంటే సమాజం చల్లగా ఉంటుంది"
- "పల్లె ఐక్యతను కాపాడుకుందాం"



నేటిధాత్రి, కాజీపేట
కాజీపేటలో నిర్వహించిన బాలవికాస వాటర్ ప్లాంట్ల వార్షికోత్సవ సదస్సులో మాజీ మంత్రి టి. హరీష్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర రాష్ట్రాల నుంచి గ్రామస్థాయి ప్రతినిధులు, నాయకులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మూడు వేల మందికి పైగా పాల్గొన్న ఈ సదస్సులో ఆయన సమగ్ర నాయకత్వం, గ్రామాభివృద్ధి, కమ్యూనిటీ భాగస్వామ్యం వంటి అంశాలపై విశదీకరించారు.

**"సమగ్ర నాయకత్వం ప్రస్తుత పరిస్థితులకు అత్యవసరం"**

ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ, "మీరు ఎంచుకున్న 'సమర్ధ నాయకత్వం -- సమగ్ర అభివృద్ధి' అనే థీమ్ ప్రస్తుత పరిస్థితులకు చాలా సమంజసం" అని పేర్కొన్నారు. సరైన నాయకత్వాన్ని విజ్ఞతతో ఎన్నుకుంటే సమాజం పది కాలాలపాటు చల్లగా ఉంటుందని అన్నారు. తప్పు నిర్ణయాల వల్ల శిక్ష మనమే అనుభవించాల్సి వస్తుందని హెచ్చరించారు.

**బాలవికాస ప్రస్థానం -- నాలుగు దశాబ్దాల సేవ**

నాలుగు దశాబ్దాల క్రితం శ్రీమతి బాల థెరిస్సా, ఆంద్రే దంపతులు వరంగల్ కేంద్రంగా ఒక మహత్తర సంకల్పంతో బాలవికాస సంస్థను స్థాపించారని గుర్తుచేశారు. ప్రజలకు ఉచిత సాయం చేయడం కాకుండా, వారిలో చైతన్యం కలిగించి తమ కాళ్లపై తాము నిలబడేలా చేయడమే సంస్థ లక్ష్యమని చెప్పారు.

**1600 ప్లాంట్లు -- 30 లక్షల మందికి స్వచ్ఛమైన నీరు**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలతో పాటు తమిళనాడు, ఒడిశా రాష్ట్రాలకు కూడా విస్తరించి మొత్తం 1600 వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం విశేషమని పేర్కొన్నారు. ఈ ప్లాంట్ల ద్వారా రోజుకు 30 లక్షల మందికి స్వచ్ఛమైన తాగునీరు అందుతుండటం గొప్ప మైలురాయిగా అభివర్ణించారు. పల్లెల్లో ఫ్లోరైడ్ సమస్య, కలుషిత నీటి వల్ల వచ్చే రోగాలను నివారించడంలో ఈ ప్లాంట్లు కీలక పాత్ర పోషిస్తున్నాయని చెప్పారు. స్వచ్ఛమైన తాగునీరు కేవలం దాహం తీర్చడం మాత్రమే కాదు, పేదవాడి ఆరోగ్యాన్ని, ఆర్థిక స్థితిని కాపాడటమేనని పేర్కొన్నారు.

**కమ్యూనిటీ ఓనర్‌షిప్ -- విజయానికి మూలం**

దేశంలో అనేక స్వచ్ఛంద సంస్థలు పనిచేస్తున్నప్పటికీ, బాలవికాస మోడల్ ప్రత్యేకమని అన్నారు. ప్లాంట్ల నిర్వహణ బాధ్యతను పూర్తిగా గ్రామ ప్రజలకే అప్పగించడం వల్లే ఈ ప్రాజెక్టు విజయవంతమైందని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో నడుస్తున్న ఈ విధానం దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తోందన్నారు.

**పల్లె ఐక్యత -- పట్టణాల్లో కోల్పోతున్న బంధాలు**

పల్లెల్లో ఒక్కరికి ఆపద వస్తే ఊరంతా ఒక్కచోట చేరుతుందని, కానీ పట్టణాల్లో పక్కింటివారి గురించి కూడా తెలియని పరిస్థితి నెలకొంటోందని వ్యాఖ్యానించారు. గ్రామాల్లో కుల, మత భేదాలు లేకుండా బతుకమ్మ, బోనాలు వంటి పండుగల్లో ఐక్యతను చూపుతారని చెప్పారు. ఈ ఆత్మీయతను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

**ఉచిత కరెంటుకు సహకారం**

బాలవికాస కేంద్రాలకు ఉచిత కరెంటు అందించాలని వచ్చిన విజ్ఞప్తిపై స్పందిస్తూ, శాసనసభలో ఈ అంశాన్ని ప్రస్తావించి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

**"మా ఊరిని మేమే బాగుచేసుకుంటాం"**

1600 ప్లాంట్లు ఒక మైలురాయి మాత్రమేనని, ఇది నిరంతర యజ్ఞమని పేర్కొన్నారు. ప్రతి పల్లెటూరు "మా ఊరిని మేమే బాగుచేసుకుంటాం, మా సమస్యలు మేమే పరిష్కరించుకుంటాం" అనే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సదస్సు ఆ దిశగా ఒక చక్కటి వేదిక కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.



## నన్ను క్షమించు అమ్మ.. లెటర్ రాసి మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య

హైదరాబాద్, నేటిధాత్రి:
వికారాబాద్‌లో విషాదం నెలకొంది. పట్టణంలోని గంగారాం సాయి బాబా కాలనీలో మహిళా కానిస్టేబుల్ బలిజ దివ్య ఆత్మహత్య చేసుకుంది.వివరాల్లోకి వెళ్తే.. సాయిబాబా కాలనీకి చెందిన బసవరాజ్ హోంగార్డుగా పనిచేసి ఆరేళ్ల క్రితం మరణించాడు. అతని మూడో కుమార్తె బలిజ దివ్య 2020వ బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుల్. గత ఐదేళ్లుగా వికారాబాద్ జిల్లా ధారూర్ పోలీస్ స్టేషన్‌లో ఆమె విధులు నిర్వహిస్తున్నారు. ఇదిలా ఉంటే శనివారం తెల్లవారుజామున తన నివాసంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వికారాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.
బలిజ దివ్య మృతదేహం వద్ద ఒక సూసైడ్ లెటర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అందులో " ప్రియమైన అమ్మ, నా కుటుంబసభ్యులు నేను ఇటువంటి నిర్ణయం తీసుకున్నందుకు నన్ను క్షమించండి. నా చావుకు ఎవరు కారణం కాదు. మెంటల్ స్ట్రెస్ తట్టుకోలేక ఈ రాంగ్ స్టెప్ తీసుకుంటున్నా. అమ్మా.. నీకు నేను భారం కాకూడదని ఈ నిర్ణయం తీసుకున్నా. నాన్న ఉంటే బాగుండే అమ్మ. నాన్న లేనందుకే నీకు ఇన్ని కష్టాలు. నన్ను క్షమించు అమ్మా" అని అందులో రాసి ఉంది. కాగా, ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. బలిజ దివ్య ఆత్మహత్యకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు.కు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## యాదగిరీశుడి సేవలో త్రిపుర గవర్నర్



యాదగిరిగుట్ట, నేటిధాత్రి:
యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహా స్వామి వారిని త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రాసేనా రెడ్డి దర్శించుకున్నారు. శనివారం ఉదయం కుటుంబసమేతంగా యాదగిరిగుట్టకు చేరుకున్న ఆయన.. వీవీఐపీ అతిథి గృహం నుంచి ప్రధానాలయంలోకి వెళ్లారు. ఆలయ ముఖ మండపం వద్ద ఆలయ ప్రధాన అర్చకులు ఆలయ సంప్రదాయ రీతిలో ఘన స్వాగతం పలికారు. అనంతరం గర్భాలయంలోకి తీసుకెళ్లి స్వయంభు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం వారికి ప్రధానార్చక బృందం వేద ఆశీర్వచనం చేయగా.. ఏవో భవానీ స్వామి వారిప్రసాదాన్ని అందజేశారు.

## నిజామాబాద్‌లో కర్కశ కొడుకు దుర్మార్గపు చర్య

### తల్లిపై దారుణంగా దాడి...బతికుండగానే మంటల్లోకి నెట్టి

నిజాబాద్, నేటిధాత్రి:
నిజామాబాద్ జిల్లాలోని కోటగిరిలో దారుణ ఘటన చోటుచేసుకుంది. వృద్ధురాలైన తన కన్నతల్లిని మద్యానికి బానిసైన ఓ కొడుకు సజీవ దహనం చేశాడు. కోటగిరికి చెందిన భూమవ్వ కొడుకు మద్యానికి బానిసై రోజూ డబ్బుల కోసం తల్లిని వేధించేవాడు. ఈ క్రమంలో శనివారం కూడా డబ్బుల కోసం భూమవ్వతో గొడవపడ్డాడు. ఆమె తన దగ్గర డబ్బులు లేవని చెప్పడంతో దాడి చేసి చంపాడు. తల్లిపై ఇంట్లోని పాత దుస్తులు వేసి నిప్పంటించాడు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## లండన్ అగ్నిప్రమాదంలో నిజామాబాద్ యువకుడు మృతి

నిజామాబాద్, నేటిధాత్రి:
లండన్‌లోని క్రొయిడాన్ ప్రాంతంలో మూడు రోజుల క్రితం జరిగిన అగ్ని ప్రమాదంలో ఎపి కి చెందిన గొంతి అభిషేక్ ప్రాణాలు కోల్పోగా, తీవ్ర గాయాలపాలై చికిత్స పొందుతున్న నిజామాబాద్‌కు చెందిన సాయి శ్రీకర్‌ను వైద్యులు బ్రెయిన్ డెడ్‌గా నిర్ధారించారు. ఒకే రూమ్‌లో ఉంటున్న వీరు ఎంబీఏ పూర్తిచేసి పార్ట్‌టైమ్ ఉద్యోగం చేస్తున్నట్లు సమాచారం. అయితే, ఈ అగ్నిప్రమాదం నుంచి తప్పించుకున్న మరో విద్యార్థి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం. లండన్ డుప్పాస్ హిల్స్ టెర్రాస్‌లోని రెండు అంతస్తుల నివాసంలో రెండు రోజుల క్రితం



గ్యాస్ లీకై మంటలు చెలరేగాయి. గ్రౌండ్ ఫ్లోర్ నుంచి మొదటి అంతస్తుకు మంటలు, దట్టమైన పొగ వ్యాపించడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో సాయి శ్రీకర్ అవయవాలను దానం చేసేందుకు అంగీకరించినట్లు నిజామాబాద్‌లోని శ్రీనగర్ కాలనీలో నివాసముంటున్న అతడి తల్లిదండ్రులు వెల్లడించారు.

## మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్‌పై కక్షసాధింపు

### పోలీస్ కేసులతో కుట్రపూరిత చర్యలు: హరీష్ రావు



హైదరాబాద్, నేటిధాత్రి:
మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తూ వరుసగా అక్రమ కేసులు బనాయించి అరెస్ట్ చేయడాన్ని మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు. బీఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను రాజకీయంగా ఎదుర్కోలేక.. పోలీసులను అడ్డం పెట్టుకుని కాంగ్రెస్ నాయకులు ఇలాంటి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆయన మండిపడ్డారు. మున్సిపల్ ఎన్నికల సమయం నుంచి మల్లికార్జున్ గౌడ్‌పై కాంగ్రెస్ నాయకులు కక్షకట్టారని, ఇప్పటికే ఆయనపై నాలుగు తప్పుడు కేసులు పెట్టారని ఆ కేసుల్లో ఆయనకు హైకోర్టు స్టే ఇచ్చినా ఎలాగైనా జైలుకు పంపాలన్న దురుద్దేశంతో వెంటనే మరో కొత్త అక్రమ కేసు పెట్టి పోలీసులు అరెస్ట్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ దౌర్జన్యానికి నిదర్శనమని హరీశ్‌రావు అన్నారు. అధికార పార్టీ నాయకులకు కొమ్ముకాస్తూ చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తున్న పోలీసుల తీరు మారాలని మల్లికార్జున్ గౌడ్‌ను తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. అక్రమ కేసులతో ఇబ్బంది పడుతున్న ప్రతి కార్యకర్తకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

## 'హెచ్‌పీవీ' వ్యాక్సినేషన్ డ్రైవ్‌కు శ్రీకారం చుట్టిన తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్, నేటిధాత్రి:
. దేశంలో మహిళల్లో వచ్చే క్యాన్సర్లలో సర్వైకల్ కేన్సర్ రెండవ స్థానంలో ఉంది. మన రాష్ట్రంలో ఏటా సగటున 3,200 మంది మహిళలు ఈ క్యాన్సర్ బారిన పడుతున్నారు. ఈ క్యాన్సర్ 99.7% మంది పేషెంట్లకు హ్యూమన్ పాపిలోమా అనే వైరస్ వల్లే వస్తుంది. వైరస్‌ను అంతం చేయడానికే.. ఈ రోజు కేంద్ర ప్రభుత్వ సహకారంతో, రాష్ట్రవ్యాప్తంగా హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ డ్రైవ్ కు శ్రీకారం చుట్టాం. ఈ డ్రైవ్‌లో భాగంగా, 14 ఏళ్లు నిండి, 15 ఏళ్లు లోపు ఉన్న బాలికలందరికీ మనం వ్యాక్సిన్ వేయబోతున్నాం. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3.5 నుండి 4 లక్షల మంది బాలికలకు రాబోయే 3 నెలల్లో వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుంది. బయట ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఈ 'గార్డాసిల్' వ్యాక్సిన్ ఒక్క డోసు వేసుకోవాలంటే 3,000 నుండి 4,000 రూపాయలు అవుతుంది. కానీ, ప్రభుత్వం దీనిని పూర్తిగా ఉచితంగా అందిస్తోంది. నేటి నుంచి 3 నెలల వరకూ వ్యాక్సినేషన్ కార్యక్రమం కొనసాగనుంది. నెల రోజుల




వరకూ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్స్, ఏరియా హాస్పిటల్స్, కమ్యునిటీ హెల్త్ సెంటర్లతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఈ టీకా లభిస్తుంది. త్వరలోనే పీహెచ్‌సీల్లో కూడా అందుబాటులోకి తీసుకొస్తాం. తల్లిదండ్రులందరికీ నా విజ్ఞప్తి. మీ ఇంట్లో 14 ఏళ్ల ఆడబిడ్డ ఉంటే, వెంటనే ముందుకు వచ్చి ఈ టీకా ఇప్పించండి. మన ఆడబిడ్డల భవిష్యత్తును, తద్వారా తెలంగాణ భవిష్యత్తును కాపాడుకుందాం' అని అన్నారు.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999